శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## ఎంపీ వేమిరెడ్డి సహకారంతో విద్యుత్ సమస్య పరిష్కారం

- 7లక్షల ఎంపీ నిధులు కేటాయింపు - 4 వారాల్లో పరిష్కరించాలని అధికారులకు ఆదేశం
- ఉదయగిరిలో ప్రచారం సందర్భంగా సమస్యను ఎంపీ, ఎమ్మెల్యే దృష్టికి తెచ్చిన స్థానికులు



**నెల్లూరు, జులై 5, ప్రభాతవార్త-వైద్యం** ఉదయగిరిలో స్థానికులు ప్రస్తావించిన విద్యుత్ సమస్యలపై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సత్వరమే స్పందించారు. విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు ఎంపీ నిధులు నుంచి 7 లక్షల మంజూరు చేసి సమస్య పరిష్కారానికి చర్యల చేపట్టారు. గురువారం ఉదయగిరి పట్టణంలోని దిలావర్ భాయ్ వీధిలో షబ్బీర్ కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు. ఇంటింటికి టీడీపీ కార్యక్రమం కింద ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ నేపథ్యంలో స్థానికులు తాము ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను ఎంపీ, ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఉదయగిరి పట్టణంలోని షబ్బీర్ కాలనీలో నివాస గృహాలపై నుంచి ప్రస్తుతం వెళ్తున్న 11 కేవీ/ఎల్‌టీ లైన్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ (డీటీఆర్)లను స్థల మార్పిడి చేయాలని కోరారు. వైర్లు ఇంటి మీదుగా వెళ్లడం వల్ల విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయని, కరెంటు షాకులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని నివాసితులు చెప్పారు. దాంతో స్పందించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. అక్కడి నుంచే విద్యుత్ శాఖ ఎస్‌ఈ, డీఈలతో మాట్లాడారు. శుక్రవారం అధికారులతో మరో మారు మాట్లాడిన ఎంపీ వేమిరెడ్డి సమస్య గురించి మరిన్ని వివరాలు ఆరా తీశారు. విద్యుత్ వైర్ల సమస్యతో స్థానికులు పడుతున్న ఇబ్బందులను దృష్టికి తెచ్చి వెంటనే విద్యుత్ లైన్ల మార్పిడికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అందుకు అవసరమైన నిధులను ఎంపీ ల్యాబ్స్ నుంచి 7లక్షలు మంజూరు చేశారు. దాంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఏళ్లుగా తాము పడుతున్న ఇబ్బందుల నుంచి ఉపశమనం లభించిందని చెబుతున్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## టెక్నాలజీ తెలిసిన మంచి మనిషి మంత్రి నారాయణ

- నిబద్దత క్రమశిక్షణ మంత్రి నారాయణ కేరాఫ్ అడ్రస్
- నెల్లూరు మంత్రి క్యాంపు కార్యాలయంలో టీడీపీ ప్రెసిడెంట్లు, క్లస్టర్ల, కోక్లస్టర్ల సమీక్ష సమావేశం
- మంత్రి నారాయణ పనితీరును కొనియాడిన తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్లు
- పార్టీ శ్రేణులకు దిశానిర్ధేశం చేసిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ



**నెల్లూరు, జులై 5, ప్రభాతవార్త - వైద్యం** నెల్లూరు సిటీ నియోజక వర్గ డివిజన్ల టీడీపీ ప్రెసిడెంట్లు, క్లస్టర్, కోక్లస్టర్లతో క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నారాయణ, తెలుగు దేశం పార్టీ అబ్జర్వర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నాయకులకు కేటాయిం చిన పదవుల ను బాధ్యతగా భావించాలని సూచించారు. నిత్యం ప్రజలతో మమేకమై పార్టీని బలోపేతం చేయటంపై దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా ఖాదీ గ్రామీణ పరిశ్రమల కార్పొరేషన్ చైర్మన్, నెల్లూరు సిటీ అబ్జర్వర్ కేకే చౌదరి మాట్లాడుతూ రాజకీయాల్లో జవాబుదారీ తనం చాలా ముఖ్యమైందన్నారు. నెల్లూరు సిటీలో నారాయణ దాన్ని తూచా తప్పక అమలు చేస్తున్నారని తెలిపారు. కష్టపడ్డవారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని చెప్పారు. ప్రభుత్వ పథకాల ఫలాలు ప్రజలకు అందేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉండాలని అన్నారు. డివిజన్ పరిధిలోని ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. సుపరిపాలన తొలి అడుగు లక్ష్యాన్ని వందకు 100 శాతం పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మన్నెం శ్రీనివాసులు మాట్లాడుతూ మంత్రి నారాయణ సార్‌పై సీఎం చంద్రబాబుకి అపారమైన నమ్మకం ఉందన్నారు. టెక్నాలజీతో నారాయణ సార్ ముందుకెళ్తున్నారన్నారు. సార్‌తో కలిసి పని చేసిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. తదనంతరం రాష్ట్ర కార్యదర్శి ఇడమాడకల కుమార్ మాట్లాడుతూ అమరావతి రూపశిల్పి మంత్రి నారాయణ అని కొనియాడారు. నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన మంచి వ్యక్తి మంత్రి నారాయణ అని అన్నారు. రాజకీయాల్లో మంత్రి నారాయణ సార్‌ని చూసి నేర్చుకోవాల్సింది చాలా ఉందన్నారు.

## నేడు మంత్రులు నారా లోకేష్, ఫరూక్ నెల్లూరుకు రాక





**నెల్లూరు కలెక్టరేట్, జులై 5, ప్రభాతవార్త:** రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ నెల్లూరు నగర పర్యటన ఖరారైంది. ఆదివారం రాత్రి 9.40 గంటలకు నెల్లూరు నగరంలోని అనిల్ గార్డెన్స్‌కు మంత్రి నారా లోకేష్ చేరుకుని, రాత్రి బస చేస్తారు. సోమవారం ఉదయం 9 గంటలకు నెల్లూరు నగరంలోని వీఆర్ హైస్కూల్ ను లోకేష్ ప్రారంభిస్తారు. అనంతరం 10.40 గంటలకు అనిల్ గార్డెన్ చేరుకుని పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.20 గంటలకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నివాసానికి చేరుకుంటారు. మధ్యాహ్నం నాలుగు గంటలకు నెల్లూరు బారాషహీద్ దర్గాను సందర్శించి, రొట్టెల పండుగలో పాల్గొంటారు.

**రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పర్యటన** రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదివారం సాయంత్రం 7 గంటలకు నెల్లూరు ఆర్ అండ్ బి అతిథి గృహానికి చేరుకుంటారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మంత్రి నారా లోకేష్‌తో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు.

## భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

- జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, జులై 5, ప్రభాతవార్త** బారాషహీద్ దర్గా రొట్టెల పండుగకు విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విధులు కేటాయించిన సిబ్బంది అందరూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశించారు. శనివారం సాయంత్రం బారాషహీద్ దర్గా ప్రాంగణంలో రొట్టెల పండుగ ఏర్పాట్లను కలెక్టర్ ఆనంద్, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, కమిషనర్ నందన్ పరిశీలించారు. దర్గా ప్రాంగణంలోని పోలీస్ కంట్రోల్ రూమ్, స్వర్ణాల చెరువు ఘాట్ పరిసర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 6 నుంచి ఐదు రోజుల పాటు జరిగే ప్రపంచ ప్రసిద్ధిగాంచిన రొట్టెల పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని చెప్పారు. రొట్టెల పండుగలో పాల్గొనే అధికారులు, సిబ్బందికి విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేశామని, వీరంతా రేపటి నుంచి విధులకు హాజరవుతారని కలెక్టర్ చెప్పారు. సిబ్బంది అందరూ తమకు కేటాయించిన ప్రాంతాల్లో విధులను ఎటువంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని సూచించారు. అన్ని శాఖల హెచ్ ఓ డిలు నిరంతరం అందుబాటులో ఉంటూ ఏర్పాట్లు పర్యవేక్షించాలన్నారు. ప్రధానంగా విద్యుత్ శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, రెండు గంటలకు ఒకసారి దర్గా ప్రాంగణంలోని అన్ని దుకాణాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి విద్యుత్, అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దర్గాకు వచ్చిన భక్తులందరూ సంతృప్తిగా దర్శనం చేసుకుని ప్రశాంతంగా తిరిగి వెళ్లడమే లక్ష్యంగా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సింధు ప్రియ, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఉదయగిరి పోస్టాఫీసులో సౌకర్యాలు కరువు



**ఉదయగిరి, జులై 5, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరిలోని సబ్ పోస్టాఫీసులో ఖాతాదారులు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు గురవుతున్నారు. పోస్టాఫీసులో ఖాతాదారులు కూర్చునేందుకు ఏర్పాటు చేసిన రెండు ఇనుప కుర్చీలు మరమ్మత్తులకు గురయ్యాయి. కుర్చీల కాళ్లు విరగడంతో అవి ప్రజల కూర్చునేందుకు సౌకర్యవంతంగా లేకపోవడంతో సిబ్బంది వాటిని పక్కన పెట్టకపోవడంతో అవి తెలియక ఖాతాదారులు వాటిపై కూర్చొని ప్రమాదానికి గురవుతున్నారు. అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# రొట్టెల పండుగకు సర్వం సిద్ధం

## నేటి నుంచి ఐదు రోజులపాటు రొట్టెల పండుగ



- కోర్కెల రొట్టెల కోసం దేశ విదేశాల నుంచి కదిలి వస్తున్న భక్తజనం
- భక్తులతో కళకళలాడుతున్న దర్గా ప్రాంగణం
- ఏర్పాట్లు పూర్తిచేసిన జిల్లా యంత్రాంగం
- భక్తులకు నిరంతరం స్వచ్ఛమైన తాగునీరు
- విరివిగా మరుగుదొడ్లు ఏర్పాటు
- 5000 మందికి పైగా సిబ్బందితో పరిశుభ్రతకు పెద్దపీట
- 7 జోన్లుగా దర్గా ప్రాంగణంలో పారిశుద్ధ్య పనులు
- 1600 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు
- స్వర్ణాల చెరువులో గజ ఈతగాళ్లు, బోట్లతో గస్తీ 70 సీసీ కెమెరాలతో నిరంతరం నిఘా
- 24 పార్కింగ్ ప్రదేశాల ఏర్పాటు
- ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న కలెక్టర్, ఎస్పీ, జెసి, మున్సిపల్ కమిషనర్



**నెల్లూరు కలెక్టరేట్, జులై 5, ప్రభాతవార్త :** మతసామరస్యానికి ప్రతీకగా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన బారాషహీద్ దర్గా రొట్టెల పండుగకు సర్వం సిద్ధమైంది. కోర్కెల రొట్టెల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. భక్తజన కోర్కెల తరంగాలతో స్వర్ణాల చెరువు సరికొత్త శోభను సంతరించుకుంది. నేటి నుంచి ఈనెల 10 వరకు ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా పండుగను నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. దేశ విదేశాల నుంచి భక్తజనం తరలి రావడంతో దర్గా ప్రాంగణం భక్తులతో కళకళలాడుతుంది. ఈనెల 6వ తేదీ సంథల్ మాల్, 7న గంధ మహోత్సవం, 8న రొట్టెల పండుగ, 9న తహలీల్ ఫాతేహ, 10న ముగింపు వేడుకలతో రొట్టెల పండగ ముగియనుంది. రొట్టెల పండుగకు తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎస్పీ కృష్ణ తేజ, జాయింట్ కలెక్టర్ కార్తీక్, మున్సిపల్ కార్పొరేషన్ నందన్ నిరంతరం ఏర్పాట్లు పర్యవేక్షిస్తూ అధికారులకు సూచనలు ఇస్తున్నారు.

### - పారిశుధ్యానికే అగ్రతాంబూలం..
### - ఘనమైన సేవలకు సర్వదా సిద్ధం అంటున్న మున్సిపల్ శాఖ

రొట్టెల పండుగ లో అత్యంత కీలకమైన పారిశుధ్యానికి పెద్ద పీట వేస్తూ దాదాపు 5 వేల మంది సిబ్బందిని మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహించేలా కేటాయించారు. దర్గా పరిసర ప్రాంతాల్లో ఎటువంటి చెత్త కాగితం కనపడకుండా వెంటవెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. అలాగే భక్తులకు స్వచ్ఛమైన మంచినీరు అందించేందుకు దర్గా ప్రాంతంలో, పార్కింగ్ ప్రదేశాల్లో 26 మంచినీటి కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి పార్కింగ్ ప్రదేశంలో మొబైల్ టాయిలెట్ సౌకర్యం కల్పించారు.

### భక్తుల భద్రతే మాకు ముఖ్యం అంటున్న పోలీస్ శాఖ

లక్షలాది భక్తులు విచ్చేసే రొట్టెల పండుగలో భద్రతకు ప్రాధాన్యతనిచ్చి పోలీస్ శాఖ జిల్లా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేసింది. పక్క జిల్లాల నుంచి సిబ్బందిని డిప్యూట్ చేసుకొని, సీసీ, డ్రోన్ కెమెరాల డేగ కళ్ళతో అత్యంత జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే నెల్లూరు నగరానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తూ సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. 1600 పోలీసులను బందోబస్తు విధులకు కేటాయించారు. దర్గా ప్రాంగణం, 24 పార్కింగ్ ప్రదేశాల్లో 70 సీసీ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షించేలా ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి దర్గా ప్రాంతమంతా పోలీస్ కనుసన్నల్లో ఉండే ఏర్పాటు చేశారు.

### నిరంతర విద్యుత్ ఇస్తాం..
### - ఎర్త్ మాత్రం తప్పనిసరి అంటున్న విద్యుత్ శాఖ

బారాషహీద్ దర్గా పరిసర ప్రాంతాలు దేదీప్యమానంగా వెలుగొందేందుకు నిరంతర విద్యుత్తును అందిస్తామని, ఇందుకుగాను 12 ప్రత్యేక ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశామని ఎస్ ఈ విజయన్ తెలిపారు. 25 మంది సిబ్బందితో షిఫ్ట్‌ల వారీగా నిరంతరం అప్రమత్తంగా ఉండేందుకు చర్యలు తీసుకున్నారు. అయితే దర్గా ప్రాంతంలో ఏర్పాటుచేసిన షాపుల వారు తప్పనిసరిగా విద్యుత్ ఎర్త్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

### స్వర్ణాల సేవ కు మత్స్య శాఖ సిద్ధం..

భక్తులు పుణ్య స్నానమాచరించే స్వర్ణాల చెరువులో ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా మత్స్యశాఖ అన్ని చర్యలు తీసుకుంది. దాదాపు 30 మంది సిబ్బంది, షిఫ్ట్ కు 15 మంది చొప్పున గజ ఈతగాళ్ళతో 3 షిప్టుల్లో మొత్తం 45 మందిని నియమించారు. అదేవిధంగా 3 మరబోట్లతో చెరువు లోని నీటిని ఎప్పటికప్పుడు సైకిలింగ్ చేసేందుకు సిద్ధంగా ఉంచారు.

### అప్రమత్తంగా అగ్నిమాపక శాఖ

జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దర్గా ప్రాంగణంలో ఎటువంటి అగ్ని ప్రమాదాలు సంభవించకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నారు. ప్రకాశం, బాపట్ల, పల్నాడు, అన్నమయ్య, తిరుపతి, కడప జిల్లాల నుంచి 132 మంది అగ్నిమాపక సిబ్బందిని ప్రత్యేకంగా నియమించారు. నాలుగు అగ్నిమాపక యంత్రాలు, రెండు రెస్క్యూ బోటులు, ఒక మిస్ట్ బుల్లెట్, 30 మంది ప్రత్యేక టీమ్‌తో 40 మంటలను ఆర్పే మిషన్లను ఏర్పాటు చేశారు. ఘాట్ వద్ద ఎప్పటికప్పుడు నీటిని శుభ్రపరిచేందుకు 10 క్లీనింగ్ పంప్స్ ను ఏర్పాటు చేశారు.

### వైద్య సాయం అంతా ఉచితం అంటున్న వైద్య ఆరోగ్య శాఖ

జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత ఆధ్వర్యంలో రొట్టెల పండుగకు విచ్చేసే భక్తులకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ విభాగం నుండి 2 మెడికల్ క్యాంపులు, ప్రవేటు నుండి 7 మెడికల్ క్యాంపులు మొత్తం 9 మెడికల్ క్యాంపులు, 3 అంబులెన్సు లను సిద్ధం చేశారు. ఇందులో సాధారణ డాక్టర్లతో పాటు అత్యవసర సేవలు అందించేందుకు సూపర్ స్పెషలిటి డాక్టర్ల 24 గంటలూ అందుబాటులో ఉంటారు.

### విస్తృత ప్రచారానికి సమాచార శాఖ సిద్ధం

జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి శివశంకరరావు ఆధ్వర్యంలో రొట్టెల పండుగ విశేషాలను ఫోటోలు, వీడియోలు, వార్త కథనాల ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు అందించేందుకు పిఆర్ టీములు సిద్ధమయ్యాయి. అదేవిధంగా దర్గా ప్రాంతం, ఇతర పార్కింగ్ ప్రదేశాల్లో పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ఏర్పాటు చేసి భక్తులకు వివిధ రకాల సమాచారాన్ని అందించేందుకు ఏర్పాటు చేశారు. మీడియా ప్రతినిధులు, ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల కోసం ప్రత్యేకంగా మీడియా పాయింట్‌ను ఏర్పాటు చేశారు.

## సాయిబాబా ఆలయానికి ఎంపీ వేమిరెడ్డి వెయ్యి కేజీల బియ్యం వితరణ





**నెల్లూరు, జులై 5, ప్రభాతవార్త- వైద్యం** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఉదయగిరిలోని శ్రీ గణేష్ దత్తసాయి మందిరంలో 10న నిర్వహించనున్న గురు పౌర్ణమి వేడుకలకు వెయ్యి కేజీల బియ్యం వితరణగా అందజేశారు. శనివారం ఈమేరకు వీపీఆర్ బృందం బియ్యాన్ని సదరు ఆలయానికి అందించారు. ఇటీవల ఉదయగిరి పట్టణంలో సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికి టీడీపీ కార్యక్రమం నిర్వహిస్తుండగా.. ఆలయ కమిటీ బృందం ఎంపీ వేమిరెడ్డి నిర్వహిస్తుండగా.. ఆలయ కమిటీ బృందం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కలిశారు. ఉదయగిరి బీసీ కాలనీలో మహిళలంతా సొంత నిధులతో ఆలయాన్ని నిర్మించుకున్నామని, 10న గురు పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నామని, ఎంపీకి, ఎమ్మెల్యే 10న గురుపౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నామని, ఎంపీకి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి ఆహ్వానం పలికారు. ఈ నేపథ్యంలో ఎంపీ వేమిరెడ్డి తనవంతుగా 1000 కేజీ బియ్యం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట మేరకు శనివారం బియ్యాన్ని ఉదయగిరిలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఎంపీ వేమిరెడ్డి దాతృత్వంపై కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు అన్నదానం కోసం బియ్యం ఎంతో ఉపయోగపడతాయని వారు తెలిపారు. శిర్డీ సాయిబాబా ఆశీసులు వేమిరెడ్డి దంపతులపై మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బయ్యన్న, రియాజ్, నలుపోగు రాజా, బొజ్జా నరసింహులు, నాగయ్య, పెద్ద వెంకటయ్య, నాగయ్య, కమిటీ సభ్యులు రాజేశ్వరి, నిరూప, రాజేశ్వరి, రామకృష్ణారెడ్డి, వాణి, మల్లేశ్వరి, పద్మావతి తదితరులు ఉన్నారు.

# 32వ ఏపీ న్యూరో కాన్ సదస్సు

## రెండవ రోజు ముఖ్య అతిథి డాక్టర్ పొంగూరు నారాయణ





**నెల్లూరు, జులై 5, ప్రభాతవార్త-వైద్యం** నారాయణ మెడికల్ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న 32వ ఏపీ న్యూరో కాన్ సదస్సుకు రెండవ రోజు ముఖ్య అతిథిగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ శరణి పొంగూరు విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.నారాయణ మాట్లాడుతూ సౌత్ ఇండియాలోని వివిధ రాష్ట్రాల నుంచి ప్రముఖ న్యూరాలజీ వైద్యులు అందరూ విచ్చేసి వారి విజ్ఞానాన్ని పంచుకోవడం ఈ సదస్సులో జరుగుతుందని ఇందు వలన రోగులకు ఎంతో ఉపయోగం చేకూరుతుందని ఇటువంటి సదస్సును నెల్లూరులోని నారాయణ మెడికల్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అనంతరం శరణి పొంగూరు మాట్లాడుతూ ఈ సదస్సులో న్యూరాలజీలో వస్తున్న అత్యాధునిక వైద్య విధానాల గురించి పరికరాల గురించి తెలుసుకోవడం జరుగుతుందని సుమారు 700 మందికి పైగా వైద్యులు పాల్గొంటున్నారని 70 మందికి పైగా వక్తలు ప్రసగిస్తారని తెలిపారు. సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ నారాయణ హాస్పిటల్ న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ సౌత్ ఇండియా నుంచి కాకుండా నార్త్ నుంచి కూడా అనేక మంది వైద్యులు విచ్చేశారని, మూర్ఛ, స్ట్రోక్, బ్యాక్ పెయిన్, పార్కి ఇన్ సన్ తదితర జబ్బులకు అందించే వినూత్న వైద్య విధానాల గురించి చర్చించుకోవడం ద్వారా విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకోవడం జరుగుతుందన్నారు. అలాగే నెల్లూరుపై ,నారాయణ పై ఉన్న అభిమానంతో లండన్‌లోని కింగ్స్ కాలేజీ వైద్యులు, నెల్లూరు వాసి డాక్టర్ మెట్టా వినోద్ కుమార్ రావడం ఎంతో సంతోషమని అలాగే కింగ్స్ కాలేజీ నారాయణ మెడికల్ కళాశాలతో ఎంవోయూ చేసుకోవడం పార్కిన్సన్ జబ్బుకు అత్యాధునిక చికిత్స పద్ధతులను ఇక్కడ అవలంభించేందుకు సహకరించిన డాక్టర్ వినోద్‌కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ న్యూరో సైన్సెస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, అపోలో హాస్పిటల్ న్యూరాలజిస్ట్ డాక్టర్ ఏవీ రమణమూర్తి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ సదస్సు ఎంతో ఉపయోగపడుతుందని , అలాగే ప్రజలు కుడా తమ వంతు బాధ్యతగా జబ్బులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నెల్లూరు న్యూరో క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ పీఎస్ రెడ్డి గతంలో రెండు మార్లు ఈ సదస్సు నిర్వహించడం జరిగిందని, అయితే ఈ సారి ఇంత గొప్పగా నిర్వహించడం ఆనందాన్నిస్తుందని ఈ సమాచారాన్ని ప్రజలకు తెలియజేసేలా మీడియా మిత్రులు సహకరించాలని కోరారు. నారాయణ వైద్య విద్యాసంస్థల కోఆర్డినేటర్ డాక్టర్ బిజు రవీంద్రన్, నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ వైద్య విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు నిర్వహిస్తున్న ఈ సదస్సు విజయవంతం అయ్యేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య విద్యార్థులు, వైద్యులు, నారాయణ హాస్పిటల్ ఏజీఎం ఏసీ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 10వ రెవెన్యూ క్రీడా సాంస్కృతిక మహోత్సవాల నిర్వహణకు ఎంపీ ఆర్థిక సహాయం

- 11 లక్షలు అందించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి
- ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన జిల్లా రెవెన్యూ ఉద్యోగులు



**నెల్లూరు, జులై 5, ప్రభాతవార్త** : నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. నెల్లూరు జిల్లాలో 10వ రెవెన్యూ క్రీడా సాంస్కృతిక ఉత్సవాల నిర్వహణ కొరకు 11లక్షల ఆర్థిక సహాయం చేశారు. నెల్లూరులోని తన నివాసంలో అసోసియేషన్ సభ్యులకు చెక్కును అందించారు. ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆనంద్ ఈనెల 11,12,13వ తేదీల్లో నెల్లూరు నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో 10వ జిల్లా రెవెన్యూ క్రీడా సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహించుటకు అనుమతిచ్చారు. జిల్లా రెవెన్యూ క్రీడా సాంస్కృతిక ఉత్సవాలలో పాల్గొనే జిల్లాలోని రెవెన్యూ క్రీడాకారులకు కొన్ని సంవత్సరాలుగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి.. వీపీఆర్ ఫౌండేషన్ తరుపున క్రీడా దుస్తులను అందజేస్తున్నారు. గతంలో 2018లో జరిగిన జిల్లా రెవెన్యూ క్రీడల్లోనూ, 2022లో జరిగిన జిల్లా రెవెన్యూ క్రీడల్లోనూ వీపీఆర్ ట్రస్టు తరుపున దుస్తులను అందించి రెవెన్యూ ఉద్యోగుల క్రీడలకు ప్రాధాన్యతను ఇచ్చి ప్రోత్సహించారు. ప్రస్తుతం కూడా పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని రెవెన్యూ శాఖ తరుపున కలవగా వారు సానుకూలంగా స్పందించి జిల్లాలోని రెవెన్యూ క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందజేయుటకు అంగీకరించి, జిల్లా రెవెన్యూ క్రీడల నిర్వహణకు 11 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా రెవెన్యూ క్రీడా నిర్వహణకు ఆర్థిక సహాయం చేసిన పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి జిల్లాలోని అందరూ రెవెన్యూ ఉద్యోగుల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జే.ఉదయ భాస్కర్, తెలుగుగంగ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ డి.హుస్సేన్ సాహెబ్, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా రిటైర్డ్ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ముగిసిన వారాహి నవరాత్రి ఉత్సవములు



**వింజమూరు, జులై 5, ప్రభాతవార్త** : వింజమూరులోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానం నందు వారాహి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా శనివారం తో ముగిసాయి. స్థానిక పోస్టాఫీసు వీధి ప్రసన్న రెడ్డి నగర్ పాతూరు నందు శ్రీహరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానం నందు గల 9రోజులుగా వారాహి నవరాత్రి ఉత్సవములు దేవస్థాన చైర్మన్ కరకల మాలకొండారెడ్డి ఆధ్వర్యంలో ప్రతి రోజు అమ్మవారి పూజా కార్యక్రమాలు ఎంతో వైభవంగా నిర్వహించారు. వారాహి మాత ప్రాముఖ్యతను గురించి దేవస్థాన ప్రధాన అర్చకులు అభిషేక్ శర్మ చక్కగా వివరించారు. ఈ వారాహిమాతను నవరాత్రుల్లో పూజించడం వలన భూ సమస్యలు, అవివాహితులకు వివాహములు జరుగునని అందుకు నిదర్శనమే గత సంవత్సరం నవరాత్రులలో అమ్మవారిని వేడుకున్న ప్రతి ఒక్క పెళ్లి కానీ అమ్మాయికి పెళ్లిళ్లు జరిగాయని వారు సతీసమేతంగా వచ్చి ఇక్కడికి ఈ రోజు ఈ పూజల్లో పాల్గొనడం జరిగిందని వివరించారు. గత తొమ్మిది రోజుల నుంచి ప్రదోష కాలము నందు అమ్మవారికి విశేషంగా అభిషేకాలు అర్చనలు విశేష హారతులతో ఘనంగా జరిగాయని వివరించారు. చివరి రోజు అభిషేకం, హోమము పూర్ణాహుతితో ముగిసిందని దేవస్థాన కమిటీ సభ్యులు అయిన టువంటి చేబ్రోలు వసంతరావు, కొంకల శ్రీనివాసులరెడ్డి, కొండా సుధీర్, వినయ్‌రెడ్డి, వెలుగోటి కృష్ణ తెలియజేశారు.

## రక్తదాత ర్యాలీ, వీధి నాటికలు నిర్వహించిన రోటరీక్లబ్



**కావలిరూరల్, జులై 5 ప్రభాతవార్త** : ప్రపంచ రక్తదాతల దినోత్సవాలను పురస్కరించుకుని కావలి రోటరీక్లబ్ ఆధ్వర్యంలో శనివారం కావలి పాతవూరు కృష్ణుడి మందిరంవద్ద నుండి కావలి ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న రెడ్‌క్రాస్ రక్తకేంద్రం వరకు ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో కావలి పాతవూరులోని శ్రీ లక్ష్మి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సు విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మార్గమధ్యలోని ఐ లవ్ కావలి ఐ కాన్ సెంటర్ వద్ద విద్యార్థులు వీధి నాటికలు నిర్వహించి రక్తదాన ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షులు ఎ.రమేష్‌రెడ్డి, కార్యదర్శి రమేష్‌రెడ్డి, రోటరీ ఇంటర్నేషనల్ 3160 డిస్ట్రిక్ట్ కార్యదర్శి డాక్టర్ కె.మాధవరెడ్డి, రెడ్‌క్రాస్, రోటరీక్లబ్ ప్రతినిధులు నల్లూరు రవికుమార్, స్వర్ణలత, సలీంబేగ్, గోపీకృష్ణ, రవిప్రకాష్, హరినారపరెడ్డి, మధుసూధన్‌రావు, ఒరుగంటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు చేయడం ప్రతి ఒక్కరి కర్తవ్యంగా భావించాలి

### వెలుగు ఏపిఎం సుజీవన




**చేజర్ల జులై 5 ప్రభాతవార్త** : మన సంపాదనలో కొంత భాగాన్ని పొదుపు చేయడం మన అందరి కర్తవ్యంగా భావించాలని చేజర్ల వెలుగు ఏపిఎం సుజీవన పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం మండలంలోని వావిలేరు గ్రామంలో ఆర్‌బిఐ సూచనలతో ట్రిస్ సంస్థ ఆధ్వర్యంలో డిపాజిటర్ ఏడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ వర్క్‌షాపు నిర్వహించారు. అనంతరం సుజీవన మాట్లాడుతు మన సంపాదనలో 20 శాతం పొదుపు చేయాలని అన్నారు. ప్రతి మహిళ ఆర్థిక ఎదడం అనేది పొదుపు చేయడం ద్వారా సాధ్య పడుతుందని అన్నారు. ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకొని మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ట్రిస్ సంస్థ ప్రెసిడెంట్ నవరాజ్ మాట్లాడుతు అంతర్జాతీయ సర్వే ప్రకారం పురుషులు కుంటే మహిళలు 84 శాతం పొదుపు చేస్తున్నారని అన్నారు. గ్రామణి ప్రాంతాలలో కుటుంబం భారం ఎక్కువగా పేద మహిళలపై ఉందన్నారు. బ్యాంకు లావదేవిలు సక్రమంగా నడపాలని డిఫాల్టర్ కాగుడదని అన్నారు. బ్యాంకు ద్వారా ఇచ్చిన రుణాన్ని వ్యాపారాభివృద్దికి కృషి చేయాలన్నారు. సంబందించిన కరపత్రాలు ఆవిష్కరించారు. బాధితులు నగదు పోగొట్టుకున్న వెంటనే 1930కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు. అనంతరం రికవీరీ చేసిన సొమ్మును న్యాయస్థానం అనుమతి తీసుకొని తీరిగి అప్పగిస్తారని అన్నారు. ఈకార్యక్రమంలో ట్రిస్ సెక్రటరీ అహ్మమద్ ,రిసోర్స్ పర్సన్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, సిసి సుధాకర్, విఎలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రపంచ రక్తదాతల దినోత్సవాల ముగింపు కార్యక్రమం



**కావలిరూరల్, జులై 5 ప్రభాతవార్త** : జూన్ 14వ తేదీ నుంచి నిర్వహిస్తున్న ప్రపంచ రక్తదాతల దినోత్సవాల ముగింపు కార్యక్రమం ఆదివారం నిర్వహిస్తున్నట్లు కావలి రెడ్‌క్రాస్ ఛైర్మన్ డి.రవిప్రకాష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావలి వాయునందన ప్రెస్‌రోడ్డులోని శ్రీనివాస కళ్యాణమండపంలో జరిగే ఈ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, రెడ్‌క్రాస్ రాష్ట్రకోశాధికారి పి.రామచంద్రరాజు, జిల్లా ఛైర్మన్ వాకాటి విజయ్‌కుమార్‌రెడ్డి, ఐఎంఎ రోటరీక్లబ్ ప్రతినిధులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలియచేశారు. ఈ కార్యక్రమానికి రెడ్‌క్రాస్ అధ్యక్షులు కావలి ఆర్డీఓ సన్నివంశీకృష్ణ అధ్యక్షత వహిస్తారని తెలియచేశారు. గత వారంరోజులుగా నిర్వహించిన సాంస్కృతికపోటీల విజేతలకు బహుమతుల ప్రధానం, ఉత్తమ రక్తదాతలు, రక్తదాన ప్రేరేపకులకు సత్కారములతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు, సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంద సేవాసంస్థల ప్రతినిధులు, రక్తదాన శిబిరాల నిర్వాహకులు పాల్గొంటారని తెలిపారు.

## బాబాసన్నిధిలో చలమల విగ్రహం ఏర్పాటు



**కలువాయి జులై 5 ప్రభాతవార్త** : మండలకేంద్రమైన కలువాయిలో వెలసియున్న శ్రీ షిర్డి సాయిబాబా మందిరం నందు ఆలయ వ్యవస్థాపకులు స్వర్గీయ చలమల యల్లారెడ్డి విగ్రహాన్ని వారి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. సాయిబాబా దేవాలయాన్ని కలువాయిలో పది ఏళ్ళ క్రితం చలమల యల్లారెడ్డి ప్రభావతమ్మ దంపతుల దాతృత్వంలో తన సొంత స్థలంలో వారి కుటుంబసభ్యులు స్వామి భక్త బృందం ఆశయంగా దేవస్థానం నిర్మాణం చేయడం జరిగింది. స్వామి వారి సన్నిధిలో తన శేష జీవితాన్ని బాబాకు అంకితం చేస్తు యల్లారెడ్డి సేవకుడిగా నిరంతరం పరితపించారు. ఆయన తదనంతరం యల్లారెడ్డి విగ్రహాన్ని స్వామి వారి సన్నిధిలో ఏర్పాటు చేయాలని దృఢ సంకల్పంతో శనివారం చలమల ఎల్లారెడ్డి విగ్రహానికి ఆవిష్కరణ నిర్వహించగా వారి కుటుంబసభ్యులు ఆలయ భక్త బృందం గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని తిలకించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ప్రసన్న



**ఇందుకూరుపేట, జులై 5, ప్రభాతవార్త** : ఇందుకూరుపేట మండలం నిడిముసిలి లోని నాగరాజుతోపుకు చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు జడపల్లి సుబ్బరామయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి శనివారం మృతుని స్వగృహంలో వారి చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబీకులకు సానుభూతి ధైర్యం కల్పించారు. అనంతరం జంగం వాని దొరువు సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది శీరంనవీన్ కుమార్ తండ్రి నారయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో వారి గృహంలో చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇదే గ్రామంలో తపాలా శాఖలో విధులు నిర్వహిస్తున్న శీరంషారోన్ నిస్సి ఆత్మహత్య చేసుకోవడంతో ఆమెను నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మొత్తం మీద తమ పార్టీకి చెందిన సీనియర్ కార్యకర్తలను పరామర్శించడం ఆయన అభిమానానికి నిదర్శనంగా భావిస్తున్నారు. ఈ పరామర్శలో జొన్నవాడ దేవస్థానం చైర్మన్ మావులూరు శ్రీనివాసులురెడ్డి, వైసీపీ నేతలు కొండ్లపూడి శ్రీనివాస్‌రెడ్డి, షేక్ షబ్బీర్ స్థానిక నాయకులు ఉన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం



**సీతారామపురం జులై 5 ప్రభాతవార్త** : ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న తరుణంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు సీతారా మపురం మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్‌రాజు సీతారామపురం మండల టిడిపి కో ఆర్డినేటర్ చింతల శ్రీను సూచనల మేరకు సీతారామపురం మ ండలంలోని గుండుపల్లి పంచాయితీ పరిధిలో గుండు పల్లి ఎస్‌టి కాలనీలో టిడిపి గుండుపల్లి గ్రామ కమీటి అద్యక్షులు సరికొండ రవి ఆద్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రతి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అందించిన పథకాల గురించి తెలియజేస్తు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మండల తెలుగుయువతనాయకులు పసుపులేటి వికాస్ బాబు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దాలన్నా, ఆశయ ంతో ముఖ్య మంత్రి నారాచంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. అలాగే ఉదయగిరి నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా ఎవ్వరు ఉహించని రీతిలో అభివృద్ధి చేసి జిల్లాలో మొట్టమొదటి స్థానంలో నిలపాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో గుండుపల్లి టిడిపి నాయకులు ,కార్యాకర్తలు పాల్గొన్నారు.

## తోపురి రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**లింగసముద్రం, జులై 5, ప్రభాతవార్త** : ఇటీవల హత్యకు గురైన మండల తెలుగు యువత నాయకులు తోపూరి రమేష్ తండ్రి తోపూరి నరసింహ చిత్రపటానికి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. శనివారం సాయంత్రం 5గంటలకు మండల కేంద్రమైన లింగసముద్రం పంచాయతీ రిధిలోని జంపాల వారి పాలెం గ్రామంలోని రమేష్ ఇంటికి వచ్చిన కాకర్ల సురేష్ రమేష్‌ని ఆయన భార్య అనూషని, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని మీకు తోడుగా మేమున్నామని భరోసా కల్పించారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు వేముల గోపాలరావు, కొండాపురం మండలం మాజీ జడ్పీటీసీ సభ్యులు దామా మహేష్, విశ్వనాథపురం గ్రామ సర్పంచ్ బొలినేని నాగేశ్వరరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు జంపాల శివప్రసాద్, మండల తెలుగు యువత అధ్యక్షులు జంపాల శివప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు నీలం బ్రహ్మారెడ్డి, కండే మాలకొండయ్య, చాగంటి కృష్ణ, గనకనపల్లి బాల నారాయణ, షేక్ సురేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని వ్యక్తి మృతి

**కావలిరూరల్, జులై 5 ప్రభాతవార్త** : కొండాపురం మండలం బోయిలవారిపాలెం గ్రామానికి చెందిన లింగాబత్తిన రవితేజ(22) శనివారం ఉరివేసుకుని మృతిచెందడం జరిగింది. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు లింగాబత్తిన రవితేజ సుమారు సంవత్సరం నుండి కావలి, ముసునూరులోని మహేంద్ర ట్రాక్టర్ షోరూమ్‌లో మెకానిక్ హెల్పర్‌గా పనిచేస్తున్నారని తెలిపారు. ముసునూరులో రూమ్‌ను అద్దెకు తీసుకుని ఉంటున్నాడన్నారు. ఈ నెల 5వ తేదీ ఉదయం 8 గంటలకు రవితేజ షోరూమ్ తాళాలు తీయకపోయేసరికి షోరూమ్‌లో పనిచేసే దినేష్ కుమార్, ఎస్‌కె.సుల్తాన్‌లు రవితేజ రూమ్ దగ్గరకు వెళ్లి చూడగా రవితేజ రూమ్‌లో తాడుతో ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడన్నారు. విషయాన్ని రవితేజ అన్న నవీన్‌కు తెలియచేయగా నవీన్ వచ్చి చూసి శనివారం కావలి రూరల్ పోలీసుస్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు ఇవ్వడమైనదని తెలియచేశారు. రూరల్ ఎస్‌ఐ బాజీబాబు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి




**కావలిరూరల్, జులై 5 ప్రభాతవార్త** : కావలి పట్టణ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ 5వ మహాసభ సిఐటియు కావలి కార్యాలయంలో కె.సుభాషిణి అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్.రెహెనాబేగం మాట్లాడారు. అంగన్‌వాడీలకు చాలా సమస్యలు ఉన్నాయని, వేతనం తక్కువ, పనిభారం ఎక్కువగా ఉందని తెలియచేశారు. పనిచేయడం చాలా కష్టంగా ఉందని, కనీస వేతనాలు అమలుకాని, సంక్షేమ పథకాలు ఇవ్వడంకాని ప్రభుత్వం చేయడంలేదని తెలియచేశారు. ప్రభుత్వ అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా చూపిస్తూ ఉన్నందున సంక్షేమ పథకాలకు దూరమౌతున్నారని తెలియచేశారు. ఇది చాలా అన్యాయమని గౌరవవేతనంతో పనిచేస్తున్న అంగన్‌వాడీలకు వెంటనే సంక్షేమ పథకాలు అమలు చేయాలని తెలియచేశారు. కనీస వేతనం ఇవ్వాలని, అంగన్‌వాడీ సమస్యలను అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా పరిష్కారం కాకుండా కాలయాపన చేస్తుందని తెలియచేశారు. ఈ పరిష్కారం కొరకు పోరాటాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 9వ తేదీ జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీలు అందరూ పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, రఘురావమ్మ, విజయలత, జ్యోతిలక్ష్మి, ధనలక్ష్మి, అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు అధికసంఖ్యలో పాల్గొన్నారు. **-సిఐటియు నూతన కమిటి ఎంపిక...** గౌరవ అధ్యక్షులుగా పి.పెంచలయ్య, సిఐటియు అధ్యక్షురాలుగా ఎ.జంయతికుమారి, ఉపాధ్యక్షులుగా రఘురావమ్మ, కె.సుభాషిణి, హెల్పర్ లక్ష్మి, ఎం.ప్రభావతి, ప్రధాన కార్యదర్శి కె.రుక్మిణి, కార్యదర్శి కె.విజయలత, సంయుక్త కార్యదర్శి కె.కళావతి, ఎన్.ధనలక్ష్మి, హెల్పర్ మణిరాజేశ్వరి, కోశాధికారి కె.జ్యోతిలక్ష్మిలతో పాటు మొత్తం కమిటి సభ్యులు 19 మందిని ఎన్నుకోవడం జరిగింది.

## హనుమంత వాహనంపై పాండురంగడు



**కలువాయి జులై 5 ప్రభాతవార్త** : శ్రీరుక్మిణి సమేత పాండురంగస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం హనుమంత వాహనంపైన పాండురంగస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో భాగంగా దేవస్థానం నందు ప్రత్యేక అలకంరణపూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఉత్సవరథంపై రుక్మిణి,దేవి పాండురంగస్వామి వారిని పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. కార్యాక్రమానికి ఉభయకర్తలుగా మెంటా పవన్, మాధురి, మెంటా వెంకటేశ్వర్లు, హేమమాలిని, గార్లపాటి రమేష్, లక్ష్మీకుమారి, పెసల హనుమాజి రావు, రత్నం కుమారి, దంపతులు వారి కుటుంబసభ్యులు వ్యవహారించారు.

## వైసిపిని వీడి టిడిపి తీర్ధం పుచ్చుకున్న గురివింద పూడి నాయకులు



**మనుబోలు జులై 5 ప్రభాతవార్త** : తెలుగుదేశం పార్టీలో చేరిన మనుబోలు మండలం గురువిందపూడికి చెందిన సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ మన్నెమాల సుదీర్‌రెడ్డి 150కుటుంబాలతో శనివారం నాడు తెలుగుదేశం పార్టీలో చేరారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి , సుధీర్‌రెడ్డిని ఆత్మీకంగా పార్టీలోకి ఆహ్వానించారు. సుధీర్‌రెడ్డితోపాటు సర్పంచ్ పంచాయితీ వార్డు సభ్యులందరు తెలుగుదేవం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో గురివిందపూడి సర్పంచ్ మన్నెమాల సమత నాయకులు మన్నెమాల హరిరెడ్డి, దినేష్‌రెడ్డి, శశిదర్‌రెడ్డి, శ్యామ్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, చేవూరు హోసూరయ్య, చేవూరు వంశీకృష్ణా, అంగిలక సుబ్బయ్య, మందల వేణు, రవి చెంచయ్య, శీనయ్య, వెడి చర్ల, మల్లికార్జున గోనుస్వామి, గుండుబోయిన మస్తానయ్య దయాకర్ చిన్నబ్బయ్య తదితరులున్నారు.

## రైతులకు అండగా ఉంటు శక్తికి మించి సర్వేపల్లిని అభివృద్ధి చేస్తా : సోమిరెడ్డి



**మనుబోలు జులై 5 ప్రభాతవార్త** : శక్తికి మించి సర్వేపల్లిని అభివృద్ధి చేస్తానని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని వీరంపల్లి గ్రామంలో ఆయన పర్యటించారు. ఇంటింటికి తిరుగుతు పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈనెల రెండోవ తేది నుండి గ్రామాలలో సూపర్ పాలన తొలి అడుగు అన్న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రం లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పించన్లు అందిస్తున్నారని ఆయన కొనియాడారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఆర్‌అండ్‌బి శాఖ నుండి ఆరు కోట్లా 50 లక్షలతోను, పంచాయితీ రాజ్‌శాఖ నుండి 6 కోట్ల 50 లక్షలతో మొత్తం 13 కోట్లతో రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య, టిడిపినాయకులు మస్తాన్‌నాయుడు, పోట్లేళ్ల ప్రసాద్, రామకృష్ణా, పరంధామయ్య, రఘురా మయ్య, నూనె లక్ష్మయ్య శివుడు రాజా గౌడ్, ధనుంజయరెడ్డి, బండికట్టు రవి, పాలెపు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి




**కావలిరూరల్, జులై 5 ప్రభాతవార్త** : ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం స్థానిక ఆర్‌టిసి డిపోవద్ద ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిపో కార్యదర్శి పాకం బుజ్జయ్య మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 129 డిపోలు మరియు వర్క్ షాప్‌లందు రాష్ట్రకమిటి పిలుపుమేరకు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గత 6 సంవత్సరాల నుండి ఎటువంటి పదోన్నతులు లేకుండా చేశారని, ఆర్‌టిసి ఉద్యోగుల పదోన్నతులకు వెంటనే అనుమతులివ్వాలని కోరారు. ఆర్‌టిసి ఉద్యోగులకు చెల్లించాల్సిన గ్రాట్యూటి, తదితర బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న బకాయిలు ఇప్పటి కూటమి ప్రభుత్వం ఇస్తుందని ఆశతో ఉన్నామని తెలియచేశారు. నాలుగు డిఎలకు ఎటువంటి ఊసే లేదని ఆర్‌టిసిని గవర్నమెంట్‌లో కలిపిన తర్వాత ఎటువంటి ఆర్థికపరమైన సమస్యలు తీరలేదన్నారు. కనీసం కొత్త బస్సులు కొనడం కాని, చేయడం లేదని వెంటనే ఆర్‌టిసి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరి ఎం.మాల్యాద్రి, కోశాధికారి వెంకటేశ్వర్లు, గ్యారేజ్ అధ్యక్షులు సత్యానందం, గ్యారేజ్ సెక్రటరి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లిలో మరో జాతీయ విద్యాసంస్థ



**మనుబోలు జులై 5 ప్రభాతవార్త** : రూ.300 కోట్లతో చవటపాళెం పరిధిలో ఎన్.సీ.ఈ,ఆర్.టీ నిర్మాణంనా శక్తి మేరకు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నా. రోడ్ల నిర్మాణానికి కొత్తగా రూ.13 కోట్లు మంజూరు చేయించా. వైసీపీ పాలనలో అభి వృద్ధిని విస్మరించి అక్రమార్జనలో మునిగితేలారు. రేపు నారా లోకేష్ బాబుకు సర్వేపల్లి నియోజకవర్గంలో ఘన స్వాగతం పలుకుదాం. మనుబోలు మండలం వీరంపల్లి పంచాయతీ పరిధిలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందిఒక వైపు నేను, మరోవైపు నా కుమారుడు రాజగోపాల్ రెడ్డి, కోడలు శృతి గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతున్నాం టీడీపీ కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారు దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా పింఛన్ రూ.4 వేల నుంచి రూ.15 వేలు వరకు లబ్ధిదారులకు అందుతోందిబీహార్ లో ఇప్పటి వరకు పించన్ రూ.400 మాత్రమే ఇచ్చే వారు. ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం రూ.700 పెంచి రూ.1100 చేశారు మొదటి నుంచి సామాజిక పింఛన్ విషయంలో చంద్రబాబు నాయుడు తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు తల్లికి వందనం పథకం విషయంలోనూ చంద్రబాబు నాయుడు కొత్త చరిత్ర సృష్టించారు. ఇంట్లో ఎంత మంది పిల్లలున్నా అందరికీ పథకం వర్తింపజేసి రూ.13 వేలు చొప్పున అందించారు ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ పథకం అమలులోకి వస్తుండగా, ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబోతున్నారు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6 వేలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు కలిపి ప్రతి రైతుకు రూ.20 వేలు అందించబోతోందిఅర్హత కలిగిన ప్రతి రైతు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు అవకాశం కల్పించారుకొత్తగా ఆర్ అండ్ బీ రోడ్ల నిర్మాణానికి రూ.6.50 కోట్లు నిధులు మంజూరు చేయించాం. పంచాయతీ రాజ్ రోడ్లకు కూడా మరో రూ.6.50 కోట్లు మంజూరయ్యాయిమాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు సహకారంతో సర్వేపల్లి నియోజకవర్గానికి నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్(ఎన్.సీ.ఈ.ఆర్.టీ) మంజూరైందిరూ.300 కోట్లతో వెంకటాచలం మండలం చవటపాళెం పరిధిలో త్వరలో పనులు ప్రారంభం కాబోతున్నాయి. ఇప్పటికే సర్వేపల్లి నియోజకవర్గంలో ఐదు జాతీయ స్థాయి సంస్థలున్నాయి ఏ అవకాశాన్ని వదులుకోకుండా సర్వేపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటున్నాంపరిశ్రమల సీఎస్‌ఆర్ నిధులను సద్వినియోగం చేసుకుని ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన పరికరాలు సమకూరుస్తున్నాం సర్వేపల్లి నియోజకవర్గ ప్రజల కోసం నా శక్తి మేరకు కృషి చేస్తున్నా వైసీపీ పాలనలో అభివృద్ధిని విస్మరించి ఇతర కార్యకలాపాల్లో మునిగి తేలారు రైతులను సైతం వదిలిపెట్టకుండా కక్షసాధించి పొలాలను బీడు పెట్టించారుసబ్ స్టేషన్ లో పనిచేసే గిరిజన యువకుడిని తీసేసి ఆ ఉద్యోగాన్ని మరొకరికి రూ.5 లక్షలకు అమ్మేసుకున్నారు టీడీపీ కూటమి ప్రభుత్వం రాగానే గిరిజన యువకుడికి న్యాయం చేశాం ఇళ్ల నిర్మాణాల పేరుతోనూ అక్రమాలకు పాల్పడి దోచుకున్నారుభగవంతుడు అన్నీ గమనిస్తుంటాడు. ఎవరు తప్పులు చేసినా ఫలితం అనుభవించక తప్పదు

## లోక్ అదాలత్ ద్వారా సమన్యాయం పొందవచ్చు

**కావలిరూరల్, జులై 5 ప్రభాతవార్త** : కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు, ఖర్చు, కాలయాపనలేని అంతిమతీర్పును, ఇరుపార్టీలవారు సమన్యాయం పొందవచ్చునని కావలి సీనియర్ సివిల్‌జడ్జి ఎ.గీతావాణి తెలియచేశారు. కావలి సబ్‌కోర్టు ఆవరణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం సీనియర్ సివిల్ జడ్జి ఎ.గీతావాణి అధ్యక్షతన నిర్వహించారు. లోక్‌అదాలత్‌లో సీనియర్ సివిల్‌జడ్జి ఎ.గీతావాణి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి ఇ.సుధాకర్, స్పెషల్ మెజిస్ట్రేట్ పి.పరశురామ్‌లు కలిసి 199 సివిల్, క్రిమినల్ కేసులు మరియు చెక్‌బౌన్స్ కేసులు పరిష్కారమయ్యాయి. సుమారు 44,38,605 రూపాయల నగదును పరిష్కరించడం జరిగింది. బ్యాంకు కేసులు పిఎల్‌సి ద్వారా సుమారు 14,00,000 రూపాయల నగదును రికవరి చేయడం జరిగిందని లోక్‌అదాలత్ ఛైర్మన్ ఎం.గీతావాణి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎపిపి మృదుల, కావలి న్యాయవాదుల సంఘం ప్రెసిడెంట్ కె.చక్రపాణి, ఐ.సాయిప్రసాద్, జె.శ్రీదేవి, కె.రాములను బెంచ్‌మెంబర్లుగా నియమించారు. ఈ లోక్‌అదాలత్‌లో న్యాయవాదులు జి.మాల్యాద్రి, కెనడి, శివప్రసాద్‌రెడ్డి, జగన్‌మోహన్‌రావు, కలీమ్ రోజెదార్, మల్లికార్జున, ప్రసన్న కుమార్, మనోరమ, రాఘవరావు, అరుణసూర్య, లోక్‌అదాలత్ సభ్యులు మాలకొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రానున్న నేపథ్యంలో భారీ ఏర్పాట్లు



**నెల్లూరు, జులై 5, ప్రభాతవార్త-వైద్యం** : నెల్లూరులో అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్దమైన వీఆర్ హైస్కూల్ ప్రారంభోత్సవానికి విద్యాశాఖామంత్రి నారా లోకేష్ రానున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. ఈ క్రమంలో వీఆర్ హైస్కూల్లో విద్యాశాఖ మంత్రి రాకకు సంబంధించి ఏర్పాట్లను కూతురు షరణి తో కలిసి మంత్రి నారాయణ పరిశీలించారు. అధికారులతో సమీక్ష నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాక సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. పొరపాట్లు జరక్కుండా చూడాలని అధికారులకు సూచించారు. విద్యార్థులు, తల్లితండ్రులతో మంత్రి లోకేష్ బాబు ఇంటరాక్ట్ కానున్న నేపథ్యంలో స్కూల్ సిబ్బందికి పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం అనీల్ గార్డెన్ లో లోకేష్ బాబు బస ఏర్పాట్లు, కార్యకర్తల సమావేశం ఏర్పాట్లను మంత్రి నారాయణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్ ,కార్పొరేషన్ కమీషనర్ నందన్ ,టౌన్ డీఎస్పీ సింధు ప్రియ ,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,ప్రిన్సిపాల్ వెంకట్రావ్ ,ఎంఈఓ తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు .



# సర్వేపల్లిలో వైసీపీకి మరో భారీ షాక్




**నెల్లూరు, జులై 5, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీలో చేరిన మను బోలు మండలం గురువి ందపూడికి చెందిన సీనియర్ నాయకుడు, మా జీ సర్పంచ్ మన్నెమాల సుధీంర్‌రెడ్డి. 150 కుటుంబాలతో తెలుగు దేశం పార్టీలో చేరిన సుధీరన రెడ్డికి ఆత్మీ య ఆహ్వానం పలికిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి. సర్పంచ్‌తో పాటు పంచా యతీ వార్డు సభ్యులందరూ తెలుగుదేశం పార్టీలో చేరిక. టీడీపీలో చేరిన వారిలో గురువిందపూడి స్పంచ్ మన్నెమాల సమత, నాయకులు మన్నెమాల శ్రీహరిరెడ్డి, దినేష్‌రెడ్డి, శశిరెడ్డి, శ్యామ్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, చేవూ రు హోసూరయ్య, చేవూరు వంశీకృష్ణ, అంగిలక సుబ్బయ్య, మం దల వేణు, రవి, చెంచయ్య, శీనయ్య, వెడిచర్ల మల్లిఖార్జున, గోను స్వామి, గుండుబోయిన మస్తానయ్య, దయాకర్, చిన్న బ్బయ్య తదితరులు పాల్గొన్నారు. సోమిరెడ్డి మాట్లాడుతూ సుధీర్‌రెడ్డి చాలా సౌమ్యుడు. వివాదాలకు దూరంగా ఉంటూ గ్రామా భివృద్దే లక్ష్యంగా పని చేస్తారు. 2014-19 మధ్య ఆయన వైసీపీలో ఉన్నప్పటికి రైతులకు. సంబంధించిన పలు సమస్యలను నా దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేశారు. 2019 -24 మధ్య అధికారాన్ని అడ్డుపెట్టుకుని కొందరు చెలరేగిపోయి కక్షసాధింపు చర్యలకు పాల్పడ్డారు. ఇలాంటి పరిస్థితి గతంలో ఎప్పుడూలేదు. సర్వేపల్లి ప్రజానీకానికి నష్టం చేకూరే పని చేయ నీయం.. అలాంటి ప్రయత్నం ఎవరైనా చేస్తే ఊరుకోం. రైతులు, పేదలకు అన్యాయం జరిగినా సహించే ప్రసక్తే లేదు.

# భక్తిశ్రద్దలతో మొహరం వేడుకలు



**ఉదయగిరి, జులై 5, ప్రభాతవార్త :**మండల కేంద్రమైన ఉదయగిరి దాసరపల్లితో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం నుండి మొహరం ఉత్స వాల వేడుకలు ఉదయగిరిలోని నాగుల భావి వీధి గుంత బజార్ సెంటర్లలోని పీర్ల సావిడిలలో శుక్రవారం నుండి భక్తుశ్రద్దలతో చిన్న పెద్ద పీర్లను ప్రతిష్టించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. శుక్రవారం రోజు నుండి విద్యుత్ దీపాల కాంతులు నేల తాళాల నడుమ పెద్ద పీర్లను ఊరేగించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముస్లింలు భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. మత సామరస్యానికి ప్రతీకగా హిందూ ముస్లింలు జరుపుకుంటారు. పీర్ల చావిడిలోని పీర్లను గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం మొదటి మాసాన్ని మొహరం నెలగా భావిస్తారు. ఈ మాసంలోనే పది రోజులు పవిత్రి దినాలుగా భావిస్తూ మొహరం నిర్వహిస్తారు. హిందూ ముస్లింలు కలిసి మెలిసి పూర్వ కాలం నుంచి హిందూ ముస్లింలు మతాలకు అతీ తంగా జరుకునే మొహరం పర్వదినానికి గ్రామాల్లో ఎంతో ప్రత్యేక ఉంది. పట్టణాలు, గ్రామాలు అన్న తేడా లేకుండా వారం రోజుల పాటు హిందూ ముస్లింలు భాయి భాయి అంటూ మొహరం పర్వదినంలో పాల్గొని పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ముస్లింలకు సంబంధించిన ఏ పర్వదినానికి లేని విధంగా మొహరం పీర్ల పండుగలో మతాలకు అతీతంగా సోదరీ భావంతో పెద్ద ఎత్తున పాల్గొనడం ప్రత్యేకతగా నిలుస్తుంది. మొమరం చరిత్రః కి.పూ 650లో మహమ్మద్ ప్రవక్త మనుమడు ఇమాం హుస్సేన్(ర.జీ) ధర్మం న్యాయం కోసం యజిద్ శత్రువుపై పోరాడి అశువులు బాశారు. నాటి నుంచి త్యాగానికి ప్రతీకగా మొహరం పర్వదినాన్ని జరుపుకుంటున్నారు. వారు వీరోచితంగా పోరాడి ప్రాణ త్యాగం చేసిన గుర్తుగా, వారిని జ్ఞాపకం చేసుకుంటూ పీర్ల ప్రతిమాలను ఊరేగిస్తారు. గ్రామీణ ప్రంతాల్లో ఈపండుగను పీర్ల పండుగ అని పిలుస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పీర్లచావిడిలను అందంగా ముస్తాము చేస్తారు. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక, ప్రార్ధనలు, ఊరేగింపులు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ముస్లింలతో పాటు,మి: దూ భక్తులు గలేఫ్ పూల దుప్పట్లు స్వామి వారికి సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. పీర్ల ఊరేగింపులో అగ్ని గుండం ప్రవేశం అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహిస్తారు. చివరి రోజు పీర్ల నిమజ్జనంతో పీర్ల పండుగ ముగుస్తుంది.

# అధికారుల అనుమతులు ఉల్లంఘిస్తే చర్యలు తహశీల్దార్

**కొడవలూరు, జూలై 5, ప్రభాతవార్త:** మండలంలోని రెవెన్యూ అధికారులు అనుమతులు లేకుండా గ్రావెల్, మట్టి తరలిస్తే చర్యలు తీసుకుంటామని స్థానిక తహసిల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. గ్రామాలలో కొంతమంది అక్రమంగా గ్రావెల్ తరలింపు జరుగుతుందని సమాచారం ఉంది. అక్రమాలకు పాల్పడుతున్న వారిపై గ్రామ రెవెన్యూ అధికారుల సమాచారంతో జిల్లా అధికారులకు తెలియపరచి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మండలంలో నూతనంగా రేషన్ కార్డుల కొరకు 52 నమోదు కావడం, తప్పిదాలున్న కార్డులు కొరకు కూడా ఆన్లైన్లో రావడం జరిగింది. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

# కండరాలు వ్యాధితో ఏడో తరగతి బాలుడు మృతి

**విడవలూరు, జులై 5, ప్రభాతవార్త :** మండలం అలాగానిపాడు గ్రామానికి చెందిన లక్ష్మి నరసింహ (12) మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి ప్రతిరోజు స్కూల్‌కి వెళుతూ చదువుకునే విద్యార్థికి ఒక్క సారిగా కాళ్లుచచ్చు బనడంతో పలు హాస్పిటల్‌లో చికిత్స చేయించిన శ్వాస ఆడక శనివారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

# త్వరలోనే అర్హులైన అందరికి రేషన్ కార్డులు మంజూరు



**కొడవలూరు, జూలై 5, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరికి రేషన్ అందించాలని ఆలోచనతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టడం జరిగిందని తహసిల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి ఒక ప్రకటన తెలిపారు. నిరుపేదలైన ప్రతి ఒక్కరికి త్వరలోనే రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుంది. రేషన్ కార్డుకు అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన కార్డులు అందజేయడం, తద్వారా ఆయా డీలర్లచే సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మండలంలో రేషన్ కార్డు పొందిన ప్రతి ఒక్కరికి సకాలంలో రేషన్ బియ్యం దుకాణం నిర్వహికులు అందించకపోతే అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలు వారి సమస్యలు ఉంటే స్థానిక తహసిల్దార్ కార్యాలయంకు వచ్చి తెలియజేయాలని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు మృతి

**వరికుంటపాడు, జులై5, ప్రభాతవార్తః**రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న యువకుడు మృతిచెందాడు. దుత్తలూరు మండలం కొత్తపేటకు చెందిన తాళ్ళూరి కృపానందం(22) అలియాస్ చిన్ని శుక్ర వారం రాత్రి ద్విచక్ర వాహనంపై పామూరునుండి కొత్తపేటకు వెళుతుండగ వరికుంటపాడు సమీపంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం దాటిన తరువాత ప్రమాదవశాత్తు బొల్లాపడ్డాడు. ఈప్రమాదంలో ఇద్దరికి గాయాలుకాగ వారిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. తాళ్ళూరి కృపానందంను మెరుగైన వైద్యంకోసం నెల్లూరుకు తరలించగఅప్పటికే మృతిచెం దినట్లు వైద్యులు తెలిపారని ఎస్ఐ రఘునాద్ శనివారం తెలిపాడు. ఉదయగిరిలో పంచనామ నిర్వహించి మృతదేహాన్ని కుటుంభ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపాడు.

# ఏడాది పాలనలో ఊహించని అభివృద్ధి



**కోవూరు, జులై 5, ప్రభాతవార్త** కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశాలతో మండల టీడీపీ అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి సూచనలతో ఎంపీటీసీ సభ్యులు సునీల్‌రెడ్డి గ్రామంలో పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు అనేక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి ఈ ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి , సంక్షేమం అమలు చేసిన పథకాలపై ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. మరలా కూటమి ప్రభుత్వం వస్తేనే రాష్ట్రం బాగుంటుందని అధిక శాతం మంది ప్రజలు సంతోషం వ్యక్తం చేశారన్నారు. కోవూరు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో పయనింపజేసిన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మరలా ఎమ్మెల్యే రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు బి. శ్రీనివాసులు, ఎస్. ప్రసాద్, ఎన్. రమేష్, బి. సురేష్, ఎస్‌కే సుభాన్, ఎం. చంటి, నరేంద్ర, చైతన్య, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

# చేజర్ల ఘన నివాళులు



**కోవూరు, జులై 5, ప్రభాతవార్త :** ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు, శాసనమండలి సభ్యులు కె. శ్రీకాంత్ తండ్రి రామయ్య ఇటీవల మృతిచెందారు. ఈ మేరకు శనివారం వారి కుటుంబ సభ్యులను టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరరెడ్డి పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు జి. హరికృష్ణ, ఎస్‌కే రసూల్, టీడీపీ నాయకులు మురళీకృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

# మెగా లోక్ అదాలత్‌లో 197 కేసులు పరిష్కారం



**కోవూరు, జులై 5, ప్రభాతవార్త** కోవూరులోని కోర్టు ఆవరణలో శనివారం జరిగిన మెగా లోక్ అదాలత్ కార్యక్రమంలో మొత్తం 197 కేసులు పరిష్కారం అయ్యాయి. అందులో క్రిమినల్ కేసులు 158, సివిల్ కేసులు 11, బ్యాంకుకు సంబంధించిన కేసులు 27 పరిష్కారం కాగా దీనిని సంబంధించి 10,05,000 రూపాయలు బ్యాంకులకు సెటిల్‌మెంట్ కావడం జరిగింది. ,. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు రాంబాబు, వీరేంద్ర, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజాసత్తా బోగోలు మండల మహిళా కమిటీ ఏర్పాటు

**బిట్రగుంట జులై 5 ప్రభాతవార్త :** ప్రజాసత్తా బోగోలు మండల మహిళా కమిటీ శనివారం ప్రజాసత్తా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పులగర శోభనబాబు శనివారం ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా శోభనబాబు మాట్లాడుతూ ప్రజాసత్తా ఎటువంటి రాజకీయ పార్టీలకు అనుబంధం, సంబంధం లేని ఒక సేవా సంస్థ అని తెలిపారు. గత 2004 నుండి అన్ని వర్గాల ప్రజలకు కుల, మత ,వర్గ, రాజకీయాలకు అతీతంగా పలు సేవలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. మహిళా సంక్షేమమే ధ్యేయంగా, మహిళల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళల వ్యక్తిగత, కుటుంబ ,సామాజిక, ఆర్థిక, ఆరోగ్య, విద్య, వైద్య, లీగల్, సివిల్, ౦వెన్యూ, మరియు కేంద్ర, రాష్ట్ర, ప్రైవేటు ఉద్యోగాల సమస్యలను న్యాయబద్ధంగా, నిజనిర్ధారణలతో సంబంధిత శాఖల, ప్రజా ప్రతిని ధుల సమన్వయంతో పరిష్కరించుటలో సహకరిస్తున్నట్లు పులగర పేర్కొన్నారు. బోగోలు మండలంలోని అన్ని గ్రామాల్లో కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.. ప్రజాసత్తా మండల మహిళా కమిటీ అధ్యక్షులుగా పి.సునీత, ఉపాధ్యక్షులుగా వి.సుహాసిని, కార్యదర్శిగా ఆర్.శ్రీప్రియ, సహాయ కార్యదర్శిగా ఎ.జాలిని, ట్రెజరర్ కె.నిర్మల, కోఆర్డినేటర్ బి.ఆదిలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కె.మమత, బి.పద్మలను ఎంపిక చేశారు.

# రెడ్ బుక్ రాజ్యాంగం వైద్య విద్యార్థులపై అమలు చేయడం దారుణం



**కోవూరు, జులై 5, ప్రభాతవార్త** రిజర్వేషన్ల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వైద్య విద్యార్థులపై రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేయడం హేయమైన చర్య అని వెంటనే విద్యార్థులకు కూటమి ప్రభుత్వం బహిరంగ క్షమాపణ చెప్పాలని వైసీపీ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు కోవూ రులోని వైసీపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గుంటూరు జిల్లా పొన్నూరు మండలం మన్నవ సర్పంచ్ నాగమల్లేశ్వరరావుపై టీడీపీ రాక్షక మూకలు మారణాయుధాలతో చేసిన దాడి సభ్య సమాజంలో తలదించుకునేలా ఉందన్నారు. ఇటువంటి సంఘటనలకు వైసీపీ పార్టీ భయపడే పరిస్థితి లేదని, ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా లీగల్ సెల్ వారికి ఎల్లవేళలా ఉండగా ఉంటుందన్నారు. కేవలం రాష్ట్రంలో వైసీపీ పార్టీ నేతలపై అక్రమ కేసులు పెట్టి వారిని జైలుకు పంపడమే ఈ కూటమి ప్రభుత్వం పరమావధిగా పెట్టుకుందన్నారు. ఇటువంటి అక్రమ కేసులకు భయపడే పరిస్థితి లేదన్నారు. మరలా రానున్నది వైసీపీ ప్రభుత్వమేనని ఈ సందర్భంగా వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు చెంచురెడ్డి, న్యాయవాది మల్లికార్జున, మండల పార్టీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి, గంగవరం ఉప సర్పంచ్ మోషా, వెంకటేశ్వరరావు, ఎస్‌కే చోటీ, కార్యాలయ ఇన్‌చార్జి కవరగిరి ప్రసాద్, తదితరులు ఉన్నారు.

# వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, జులై 5, ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో శనివారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి దంపతులు, మాజీ చైర్మన్ పోలుదాసు వెంకటేశ్వర్లు దంపతులు, భక్తులు ఉన్నారు.

# వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, జులై 5, ప్రభాతవార్త** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కోదండరామిరెడ్డి వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకిషోర్ స్వామి, ఫణీంధ్ర స్వామి, భక్తులు ఉన్నారు.

# ఆదరణ కేంద్రంలో ప్రసాద్‌రెడ్డి జన్మదిన వేడుకలు




**బిట్రగుంట, జులై 5 ప్రభాతవార్త :** బోగోలు మండలం ముంగమూరు ఎయిడ్స్ ఆదరణ కేంద్రం నందు కాంట్రాక్టర్ నోటి ప్రసాద్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం కేక్ కట్‌చేసి ఎయిడ్స్ ఆదరణ కేంద్రంలో ఉన్న బాధితులకు బిరియాని ప్యాకెట్లతో పాటు పండ్లను పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రసాద్‌రెడ్డి మాట్లాడారు. ఎయిడ్స్ ఆదరణ కేంద్రంలోని బాధితుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ ఎలక్ట్రికల్ ఎ.ఇ చేజర్ల శ్రీనివాసులురెడ్డి, ఆదరణ కేంద్రం బాధ్యులు కె.సింహాద్రిరావు, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి మాట్లాడారు. ఎయిడ్స్ ఆదరణ కేంద్రంలో జన్మదినం వేడుకలు జరుపుకోవడం మంచి కార్యక్రమమని తెలియచేశారు. ఎయిడ్స్ ఆదరణ కేంద్రంలో ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ చేపట్టాలని ఈ సందర్భంగా నోటి ప్రసాద్‌రెడ్డిని అభినందించారు.

# కూటమి పాలనలో అభివృద్ధి



**చేజర్ల జులై 5 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి పాలనలో అభివృద్ధి వైపు పయనస్తుందని మండల తెలుగు దేశం నాయకులు పేర్కున్నారు. ఈ సందర్భంగా శనివారం కొలపనా యుడుపల్లి ఎన్‌వి కండ్రిక గ్రామాలలో సుపరిపాలన లో తొలి అడుగు కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి తెలుగుదేశం నాయకులుఅచ్చాల నారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు షేక్.సిరాజుద్దీన్ ఆద్వర్యంలో తొలి అడుగు గడపగడప కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమపథకాల కరపత్రాలను ఇంటింటికి అందజేశారు. ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమపథకాలను అభివృద్దిని ప్రజలకు వివరించారు. ప్రజలు ఏడాది పాలనలో సంతోషంగా ఉన్నారని పేర్కున్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులు ఆది నారాయణరెడ్డి, అచ్చాల సుబ్బారెడ్డి, క్లష్టర్ ఇంచార్జి నల్లబోతు శివకృష్ణ, భారత మహాసేన నాయకుడు జువ్విగుంట బాబు, తెలుగుదేశం పార్టీనాయకులు, బూతు కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీఎల్‌ఓలకు శిక్షణ కార్యక్రమం




**వింజమూరు, జులై 5, ప్రభాతవార్త :** వింజమూరు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం బీఎల్‌ఓలకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిటర్నింగ్ అధికారి ఎస్‌ఎం హమీద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఇండియా ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ ఆదేశాల మేరకు బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని ఈనెల 5 నుండి 17వ తేదీ వరకు నిర్వహింపబడుతుందని తెలిపారు. అందులో భాగంగా శనివారం జరిగిన కార్యక్రమంలో ఈఆర్వో, ఏఈఆర్వో పర్యవేక్షణలో తనకు కేటాయించిన ఓటర్ల జాబితాను బీఎల్‌ఓలు తప్పులను సరిదిద్ది నూతన జాబితాను సిద్దం చేయాల్సిందిగా తెలిపారు. ఉద్దేశపూర్వకంగా చేసిన తప్పిదాలను సహించేది లేదన్నారు. బీఎల్‌ఓలు ఓటర్ జాబితాను అధ్యయనం చేయాలన్నారు. ఓటరు జాబితాలో చనిపోయిన లేదా మార్పు చేయబడిన నకిలీ ఓట్లను తొలగించడం ఫారం 6,7,8 దరఖాస్తులను స్వీకరించడం క్లైయిమ్, అభ్యంతరాలకు సంబంధించిన వెర్ఫికేషన్ చేయడానికి ఫీల్డ్ సందర్శన తర్వాత ఒక నివేదికను సమర్పించాలన్నారు. ఓటర్ జాబితా నుండి పేరు తొలఅగింపు అభ్యంతరాలు స్వీకరింపబడిన ఓటర్లకు నోటీసులు జారీ చేయడం చేయాలన్నారు. నిర్ధేశించిన ప్రదేశాలలో ముసాయిదా ఓటరు జాబితాను నోటీసులను ప్రదర్శించాలన్నారు .ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఓలు షేక్ సలీం, వెంకటేశ్వర్లు, మోహన్ ,సూపర్‌వైజర్లు, బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank
స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్
కెసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501. ఫోన్: 7901626759

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సర్ఫేసీ చట్టం-2002 యొక్క సెక్షన్ 13(8) క్రింద REDEMPTION NOTICE

టు:
1. M/s సర్వం సాయి ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్ శ్రీమతి షీలా రాజన్, డి నెం.16/4/704/23, ఫ్లాట్ నెం.302, పావని మెజెస్టిక్ అపార్ట్‌మెంట్, చిల్డ్రన్స్ పార్క్ దగ్గర, నెల్లూరు-524002. (ఋణగ్రహీత)
2. శ్రీమతి షీలా రాజన్, భర్త : రాజన్, ఫ్లాట్ నెం.302, ఎ బ్లాక్, పావని మెజెస్టిక్ అపార్ట్‌మెంట్, చిల్డ్రన్స్ పార్క్ దగ్గర, నెల్లూరు-524002. (ఋణగ్రహీత).
3. శ్రీ రాజన్ కలియప్పన్, తండ్రి : కలియప్పన్, ఫ్లాట్ నెం.302, ఎ బ్లాక్, పావని మెజెస్టిక్ అపార్ట్‌మెంట్, చిల్డ్రన్స్ పార్క్ దగ్గర, నెల్లూరు-524002. (హామీదారు).
4. శ్రీ ద్వారం వేణు గోపాల్, తండ్రి : ద్వారం బాలయ్య, డి నెం.25-2-107B పాత, కొత్త నెం.25-2-1077, రెవెన్యూ కాలనీ, AM రెడ్డి హీరో షూరూమ్ ప్రక్కన, ఎకె నగర్, నెల్లూరు-524004. (హామీదారు)
5. శ్రీ షేక్ గౌస్ భాషా, తండ్రి : షేక్ ఖలీఫా సాహెబ్, డి నెం.10-44-4, బాపూజీ నగర్, కావలి, నెల్లూరు జిల్లా-524201 (హామీదారు).

డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, ఎఆర్ఎం బ్రాంచ్, తిరుపతి, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ M/s సర్వం సాయి ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్ శ్రీమతి షీలా రాజన్ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి తేది. 08.02.2022 నాటికి రూ.1,07,84,734.06/- (అక్షరాల ఒక కోటి ఏడు లక్షల ఎనభై నాలుగు వేల ఏడు వందల ముప్పై నాలుగు రూపాయల ఆరు పైసలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 08.02.2022 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 09.06.2022 న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం సందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతికంగా స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఈనాడు మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ వార్తాపత్రికలలో తేది.12.06.2022 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు 31.05.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.1,93,88,875.94/- (అక్షరాల ఒక కోటి తొంభై మూడు లక్షల ఎనభై ఎనిమిది వేల ఎనిమిది వందల డెబ్బై ఐదు రూపాయల తొంభై నాలుగు పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసి యాక్ట్ 2002, సర్ఫేసి నిబంధనలు యొక్క రూల్ 8(6) తో చదవబడే ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు. చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 27.06.2025, ప్రదేశం: తిరుపతి — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్
కెసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501. ఫోన్: 7901626759

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సర్ఫేసీ చట్టం-2002 యొక్క సెక్షన్ 13(8) క్రింద REDEMPTION NOTICE

టు:
1. M/s కామాక్షి ఎయిర్ ప్రోడక్ట్స్, ప్రొప్రయిటర్ శ్రీమతి లేఖరాజు కామాక్షి కళ్యాణి, 26-13-439, బిజెపి ఆఫీస్ ఎదురుగా, సాయిబాబా గుడి దగ్గర, నెల్లూరు-524004. (ఋణగ్రహీత)
2. శ్రీమతి లేఖరాజు కామాక్షి కళ్యాణి, భర్త : లేఖరాజు బాల సుబ్రమణ్యం, 26-3-1479, 2వ వీధి, చంద్రమౌళి నగర్, DFO ఆఫీస్ దగ్గర, వేదాయపాలెం, నెల్లూరు-524004. (ఋణగ్రహీత)
3. శ్రీ లేఖరాజు బాల సుబ్రమణ్యం, తండ్రి : లేఖరాజు బాబూరావు, 26-3-1479, 2వ వీధి, చంద్రమౌళి నగర్, DFO ఆఫీస్ దగ్గర, వేదాయపాలెం, నెల్లూరు-524004. (హామీదారు).

డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, ఎఆర్ఎం బ్రాంచ్, తిరుపతి, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ M/s కామాక్షి ఎయిర్ ప్రోడక్ట్స్ (ఋణగ్రహీత), ప్రొప్రయిటర్ శ్రీమతి లేఖరాజు కామాక్షి మరియు హామీదారు శ్రీ లేఖరాజు బాలసుబ్రమణ్యం (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి తేది. 30.11.2024 నాటికి రూ.42,95,449.17/- (అక్షరాల నలభై రెండు లక్షల తొంభై ఐదు వేల నాలుగు వందల నలభై తొమ్మిది రూపాయల పదిహేడు పైసలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 30.11.2024 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 21.06.2025 న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం సందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతికంగా స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును సాక్షి మరియు హాన్స్ ఇండియా వార్తాపత్రికలలో తేది. 25.06.2025 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు 31.05.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.44,41,526.57/- (అక్షరాల నలభై నాలుగు లక్షల నలభై ఒక్క వేల ఐదు వందల ఇరవై ఆరు రూపాయల యాభై ఏడు పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసి యాక్ట్ 2002, సర్ఫేసి నిబంధనలు యొక్క రూల్ 8(6) తో చదవబడే ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు. చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 26.06.2025, ప్రదేశం: తిరుపతి — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# వందరోజులు పూర్తిచేసుకున్న చలివేంద్రం



**కావలిరూరల్, జులై 5 ప్రభాతవార్త :** అభ్యుదయ చారిటబుల్‌ట్రస్ట్ అద్యక్షు లు పఠాన్ ఖాదర్‌బాష ఆధ్వర్య ంలో కావలి తుమ్మల పెంటరోడ్డులో మున్సిపల్ పాఠశాల ఎదురుగా ఏర్పా టుచేసిన కూలింగ్ వాటర్ చలివేంద్రం వందరోజులు పూర్తి అయిన సందర్భంగా శనివారం వివిధ స్వచ్చంద సంస్థల నిర్వాహకులు పాల్గొని కేక్ కట్‌చేసి ఘనంగా వందరోజుల వేడుకలు నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రాంగణంలో ఉన్న రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్, రమాబాయి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేయడం జరిగింది. అనంతరం మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అద్యక్షులు షేక్.ఖాదర్‌బాషా మాట్లాడారు. అభ్యుదయ చారిటబుల్‌ట్రస్ట్ అద్యక్షులు పఠాన్ ఖాదర్‌బాషా చిరువ్యాపారం చేసుకుంటూ సామాజిక కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలను పొందారన్నారు. వేసవికాలంలో ప్రజలు, పాఠశాల విద్యార్థులు, పాదాచారుల దాహార్తిని తీర్చేందుకు స్వీయ నిధులతో, దాతల సహకారంతో చలివేంద్రం నిర్వహిస్తున్నారని తెలియచేశారు. ఇలాంటి మంచి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల బాధ్యులు మొగల్ సలీంబేగ్, రాయపాటి దిలీప్‌కుమార్, ఎంవియన్ ప్రసాదరావు, మొగల్ సిరాజ్‌బేగ్, గంగపట్నం సురేంద్ర, షేక్.జమీర్, యన్.రమేష్, రఫిఅహ్మద్, ఘంటసాల రామచంద్రయ్య, ప్రభయ్య, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# డికేలో గెస్ట్ ఫ్యాకల్టీకి ధరఖాస్తుల స్వీకరణ

**నెల్లూరు, జులై 5 ప్రభాతవార్త-విద్య :** నగరంలోని స్థానిక డికే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎకనామిక్స్, సంస్కృతం లెక్చరర్స్ పోస్టులకు గెస్ట్ ఫ్యాకల్టీ కింద ధరఖాస్తులను స్వీకరిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రమణారెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ధరఖాస్తు దారులు సంబందిత సబ్జెక్టుల్లో పోస్టు గ్రాడ్యుయేషన్‌ను 50 శాతం మార్కులతో పూర్తి చేసి ఉండాలన్నారు. అశక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 9వ తేదీ లోపు ధరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాలకు 9866048662 కు కాల్ చేయ్యాలని ఆయన కోరారు.

## జెండాదిబ్బలో సుపరిపాలనలో తొలి అడుగు



**సంగం జులై 5 ప్రభాతవార్త** సంగం మండలం జెండాదిబ్బ ,అరవపాళెం గ్రామంలో తెలుగుదేశం నాయకులు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమం ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు ఆదేశాల మేరకు,దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనా రాయణరెడ్డి సూచనలు మేరకు, మం డల పార్టీ అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి ఆదేశాల మే



రకు ఈకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం 4 వేలు పెన్షన్, తల్లికి వందనం, గ్యాస్ పెన్షన్ల నగదు, విద్యార్దులకు మెగా డిఎస్‌సి, అమలు చేశారని వారు కొనియాడారు.ఆగష్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నారని తెలిపారు. రాష్ట్ర ఎన్ని ఆర్థిక ఇబ్బందులలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ 6 పథకాలు అమలు చేస్తున్నారని వారు కొనియాడారు.ఈ సంద ర్భంగా ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పర్వతాల వెంకటరత్నం, గ్రామ అధ్యక్షులు కంచర్ల నారాయణనాయుడు, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నెల్లూరు పెంచలయ్య, మండల బిసి ప్రధాన కార్యదర్శి కోసూరు ఈశ్వరయ్య, మండల ఎస్‌సిసెల్ ప్రధాన కార్యదర్శి తాళ్లూరు కిషోర్, నెల్లూరు చిన్నా, మైనార్టీ నాయకులు మరియు స్కూల్ కమీటి వైస్ చైర్మన్ సయ్యద్ సన్నావుల్లా,సీనియర్‌నాయకుడు అత్తిపాటి కిష్టయ్య, గ్రామ ఎస్‌సిసెల్ తూరా శ్రీనయ్య, టిడిపి నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## వెలుపోడు తురిమెర్ల, పెద్దపుత్తేడులో సుపరిపాలనలో తొలి అడుగు పాల్గొన్న ఎమ్మెల్యే



**దగదర్తి, జులై 5, ప్రభాతవార్త** దగదర్తి మం డల ప్రాంతమైన వెలుపోడు తురిమెర్ల, పెద్ద పుత్తేడు సుపరిపాలనలో తొలి అడుగు కా ర్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృ ష్ణారెడ్డి పాల్గొన్నారు. మూడు దశాబ్దాలుగా ప్రజలకు అందని దాక్షాల ఉన్న భూపం పిణీకి శ్రీకారం చుట్టారు. దగదర్తి మండల ప్రాంతమైన వెలుపోడు గ్రామస్తులకు 238 ఎకరాలు 238 కుటుంబాలకు పట్టాలు ఇచ్చి భూస్థానం చూపించిన ఎమ్మెల్యే కృష్ణారెడ్డికి వెలుపోడు ప్రజలు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద రైతు కుటుంబంలో జన్మించా.. రైతుల కష్టాలు తెలుసు ఎన్నికల్లో వెలుపోడు గ్రామ ప్రజలకు ఇచ్చి న హామీని నెవేర్చేందుకే ఇక్కడికి వచ్చా నేడు 238 ఎకరాలు 238 లబ్దిదారుల కుటుంబాలకు అందిస్తున్న మిగిలి ఉన్న 200 ఎకరాలు భూమి అర్హులైన లబ్దిదారులకు అందిస్తాం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనడం సంతృప్తినిచ్చిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిపాలనదక్షతకు నిదర్శనమే ఏడాది పాలన అని చెప్పారు. ఈ కార్యక్రమానికి తహాశీల్దార్ కృష్ణ, మండల అధికారులు పమిడి రవికుమార్ చౌదరి, టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళ ఆత్మహత్య

**నెల్లూరు క్రైమ్, జూలై 5, ప్రభాతవార్త :** మహిళ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు భగత్‌సింగ్ కాలనీ జగనన్న కాలనీకి చెందిన దివ్య(26) భర్తతో విడిపోయి తన ఇద్దరు పిల్లలతో కలిసి తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. ఆమెతో సన్నిహితంగా ఉండే సాయికిరణ్ గతనెలలో ఆత్మహత్యచేసుకున్నాడు. అప్పటి నుంచి ఆమె మనస్థాపానికి గురైంది. శనివారం ఆమె తన ఇంట్లోని ఫ్యానుకు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్యచేసుకుంది. కుటుంబసభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులు నవాబుపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మృతదేహాన్ని జీజీహెచ్ మార్చురీకి తరలించి కేసు నమోదు చేశారు.

## పునిత్‌సాగర్ కార్యక్రమంలో పాల్గొన్న రావూస్ ఎన్‌సిసి విద్యార్దులు




**నెల్లూరు,జులై5 ప్రభాతవార్త– విద్య** స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మైపాడుబీచ్‌లో నిర్వహించిన పునిత్‌సాగర్ అభియాన్ కార్యర్రకమంలో నగరంలోని స్థానిక రావూస్ కళాశాలకు చెందిన ఎన్‌సిసి క్యాడెట్స్ పాల్గొని బీచ్‌లోని చెత్తా, చెదారాలు శుభ్రపరిచారు. ఈ సందర్భంగా 2ఏ ఈఎంఈ సిఓ కల్నల్ అరునా ధ్‌కుమార్ మాట్లాడుతు సుమద్ర పరివాహక ప్రాంతం ఎంతో సుందరంగా ఉంటాయని, అలాగే ఈ అందం ఎప్పటికీఅలాగే ఉండాలని కేంద్రం స్వచ్ఛభారత్, పునిత్ సాగర్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేయటం జరిగింద న్నారు. తమ విద్యార్దులు ఈ కార్యక్రమంలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రావూస్ ఎన్‌సిసి అధికారి పెంచల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి




**కోవూరు, జులై 5 ప్రభాతవార్త :** పెం డింగ్ కేసుల పరిష్కారానికి కోర్టుల చుట్టూ తిరుగుతూ విలువైన కా లాన్ని వృధా చేసుకోకుండా లోక్ అ దాలత్ ద్వారా అటువంటి కేసులకు పూర్తిస్థాయిలో పరిష్కారం చేసుకో వాలని సీనియర్ సివిల్ జడ్జి పి. చైతన్య అన్నారు. కోవూరులోని కోర్టు ప్రాంణంలో శనివారం మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ లోక్ అదాలత్‌పై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని సత్వర న్యాయం పొందాలన్నారు. ఈ లోక్ అదాలత్‌లో పరిష్కారం అయ్యే కేసులన్నింటికీ పూర్తిస్థాయిలో చట్టభద్రత కూడా ఉంటుందన్నారు పెండింగ్ కేసుల పరిష్కారానికి కోర్టు చుట్టూ తిరుగుతూ కక్షిదారులు విలువైన కాలాన్ని వృధా చేసుకోకుండా రాజీకి వీలు పడే కేసులను లోక్ అదాలత్‌లో సులువుగా పరిష్కరించుకోవచ్చని అన్నారు.. లోక్ అదాలత్ సభ్యులు రాంబాబు, వీరేం ద్ర, న్యాయవాదులు ఉన్నారు.

## మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసని



**గుమ్మలదిబ్బ (కోవూరు) జులై 5 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలని ఎంఈవో–2 వై. చెంచులక్ష్మమ్మ అన్నారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ, పాటూరు, తదితర ప్రాంతాల్లో ఉన్న పాఠశాలలను శనివారం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వం నాణ్యమైన సన్న బియ్యం అందిస్తుందని, ఎక్కువమంది విద్యార్థులు ఈ భోజనాన్ని తింటున్నారన్నారు. ముఖ్యంగా ఏజెన్సీలు పరిశుభ్రమైన వాతావరణంలో వంట చేసి నిర్దేశించిన మెనూను తప్పక అందజేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

## వైభవంగా గురుపూర్ణిమ ఉత్సవాలు





**కోవూరు, జులై 5 ప్రభాతవార్త** : కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయి బాబా మందిరంలో 23వ గురు పూర్ణిమ సప్తాహ మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో పంచామృతాభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి కాగడా హారతి, పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా నారా వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ సందర్భంగా సాయి సత్సంగ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకురాలు పచ్చిపాల సుజాత, ఫౌండర్ ట్రస్టీ పచ్చిపాల గోపాల్‌రెడ్డి, ధర్మకర్తలు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, పచ్చిపాల మల్లికార్జున్‌రెడ్డి, భక్తులు ఉన్నారు.

## కంచర్ల రామయ్య దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన నారా భువనేశ్వరి



**కందుకూరు, జులై 5, ప్రభాతవార్త** ప్రముఖ విద్యావేత్త ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ అధినేత తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య దశదిన కర్మ కార్యక్రమం శనివారం ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి హాజరై రామయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ ప్రముఖులు, నాయకులు పాల్గొని రామయ్య సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంటూరి రాజేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కంద్రా మాల్యాద్రి, తల్లపనేని రవీంద్రబాబు, వడ్డెళ్ళ రవిచంద్ర, కూనం నరేంద్ర, గొంది నర్సింగరావు, రావుల రవి, ఘట్టమనేని సుబ్బారావు, కోరుకొండ అంజిబాబు, మేడ మల్లిఖార్జున, ముప్పవరపు వేణు, మట్టిగుంట శ్రీను, బ్రహ్మయ్య, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలఅడుగుకు విశేషస్పందన



**బుచ్చి జులై 5 ప్రభాతవార్త** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి విశేషస్పందన లభిస్తుందని జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు తెలిపారు. మండలంలోని నాగమాంబాపురం పంచాయితీలోని విలియమ్స్ పేట కోట్టాలు గ్రామము నందు తెలుగుదేశం సీనియర్ నాయకులు పుట్టా సుబ్రమణ్యం నాయుడు ఆధ్వర్యంలో రూరల్ అధ్యక్షులు బెజవాడ జగదీష్ పంచాయితీ అధ్యక్షులు వంటేరు గిరి ,ఉపసర్పంచ్ సందాని బాషా,నీటి సంఘం డైక్టర్ అహ్మద్‌బాషా, బూతు కన్వీనర్ సలీమ్ టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## వృద్దుల ఆచూకి ఎస్‌పితో మాట్లాడిన సోమిరెడ్డి



**మనుబోలు జులై 5 ప్రభాతవార్త** మనుబోలు మండలం వీరంపల్లి పంచాయితీ నాయుడు పల్లిలో తప్పి పోయిన వృద్దుల కుటుంబసభ్యులను శనివారం నాడు సోమిరెడ్డి చంద్రామోహన్‌రెడ్డి పరామర్శిం చారు. కోటపాటి సుబ్బయ్య ,కోటపాటి రత్నయ్య గత నెల 26 న మర్రిపాడు మండల పరిదిలోని మల్లెం కొండ దేవుడి దర్శనం చేసుకొని అనంతరం అడవిలో మామిడికాయల కోసం వెళ్లి కనిపించకుండా పోయిన ఇద్దరు వృద్దులు ఆచూకి అప్పటి నుండి గాలిస్తున్నా లభించకపోవడంతో నాయుడు పల్లిలో బాధితుల ఇంటి వద్దకు వెళ్లి అక్కడ నుండి పోన్‌లో ఎస్‌పి కృష్ణకాంత్‌తో మాట్లాడి గాలింపు చర్యలను ఉధృతం చేసి వృద్దుల ఆచూకి కనిపెట్టాలని సూచించారు. ఎఎంసి డైరక్టర్ గాలి రామకృష్ణారెడ్డి, మండలధ్యక్షులు పోన్నూరు రామకృష్ణయ్య,. తదితర మండల నాయకులు పాల్గోన్నారు.

## తొలి అడుగు లక్ష్యం ఏడాది పాలన అభివృద్ధి వివరించండి : ఎమ్మెల్యే



**వింజమూరు, జులై 5 ,ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి గడపగడపలో వివరిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చిన్నా భిన్నమైన పరిస్థితుల్లో అభివృద్ధికి సంక్షేమాన్ని జోడించి సుపరిపాలన అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దేనని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే కాకర్ల సురేషన వింజమూరు పట్టణంలోని పాత బస్టాండ్, వైశ్య బజార్ నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. గడపగడపకు వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆ ప్రాంతానికి సంబంధించిన బూత్ కన్వీనర్లు ఓటర్ ఐడీ ని నమోదు చేసుకున్నారు. పట్టణ వాసులు అపూర్వ స్వాగతం పలికి ఘన ప్రభుత్వం మంచి ప్రభుత్వం మీరు ప్రజా సేవకులు అని కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభు త్వం ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని, ఖజానా ఖాళీ చేసి లక్షల రూపాయలు అప్పును మిగిల్చి వెళ్లింద న్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్‌ను అందజేయకపోవడంతో అనేక రకాల కేంద్ర ప్రభుత్వ పథకాలు నిలిచిపోయాయన్నారు. అయితే అపార అనుభం ఉన్న ముఖ్యమంత్రి నేతృత్వంలో గత సంవత్సర కాలంగా ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి కృషి చేశారన్నారు. అదే విధంగా స్థానిక సంస్థల నిదులను అక్కడే వ్యయం చేసేందుకు వీలుగా నిబంధనలను సవరించామన్నారు. ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడిడ, సర్పంచ్ నల్లగొండ్ల సృజన, సీనియర్ నాయ కులు గణపం సుదర్శన్‌రెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, మంచాల శ్రీనివాసులు నాయుడు, కోడూరు నాగిరెడ్డి, చల్లా శ్రీనివాస్ యాదవ్, పాములపాటి మాల్యాద్రి, చాట్ల రమేష్‌రెడ్డి, పెంచలరెడ్డి, ఎస్‌కే మహబూబ్ భాషా, చాట్ల కృష్ణారెడ్డి, నారాయణ, గంగ పట్ల హజరత్, దుద్దుగుంట శ్రీనివాసులు, జనసేన మండల అధ్యక్షులు బండారు సత్యనారాయణ, క్లస్టర్, యూనిట్, ఇన్‌ఛార్జీలు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

## రొట్టెల పండుగ ఏర్పాట్లను పరిశీలించిన ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి



**నెల్లూరు క్రైమ్, జూలై 5, ప్రభాతవార్త :** నేటి నుండి 5 రోజుల పాటు జరిగే బారా షాహీద్ దర్గా రొట్టెల పండుగకు చేసిన ఏర్పాట్లను గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి, జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్‌లు శని వారం పరిశీలించారు. ట్రాఫిక్ డైవర్షన్, మె యిన్ దర్గా, ఘాట్ ఏరియా, ఎంట్రి, ఎగ్జి ట్, క్యూ లైన్, కంట్రోల్ రూమ్, అవుట్ పోస్టలను స్వయంగా పరిశీలించిన ఐజి అధి. కారులకు తగిన సూచనలు చేశారు. కంట్రోల్ రూమ్ పనితీరును, బారాషాహీద్ దర్గా పరిసరాలలో డ్రోన్ సిసి కెమెరాల నిఘాను పరిశీలించారు. 24 గంటలు అప్రమత్తంగా పనిచేసేలా కంట్రోల్ రూం పర్యవేక్షణ ఉండాలని సూచించారు. దర్గాలో రద్దీకి తగ్గట్లుగా అన్ని జాగ్రత్తలు ఏర్పాటు చేయాలని, కంటిన్జెంట్స్ ప్లాన్, క్యూఆర్‌టి టీంలు, రిజర్వు ఫోర్స్ అన్ని వేళలా అనుకోని సంఘటనలు ఎదుర్కోవడానికి సిద్దంగా ఉండాల న్నారు. బోటింగ్ పాయింట్ లలో కెపాసిటీకి మించి, లైఫ్ జాకెట్‌లు లేకుండా యాత్రికులు బోటు షికారు చేయనీకూడదని సూచించారు. అందరూ మాన్ పాక్స్, పబ్లిక్ అడ్రెస్స్ సిస్టం ను విరివిగా ఉపయోగించి కమ్యునికేషన్ గ్యాప్ లేకుండా చూసుకోవాలని ఆదేశించారు.

## రొట్టెల పండుగకు ప్రతిష్ట బందోబస్తు

**- గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి**





**నెల్లూరు క్రైమ్, జూలై 5, ప్రభాతవార్త :** రొట్టెల పండుగ సందర్భంగా వచ్చే భక్తుల శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, ఇబ్బందులు పడకుండా చూసేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి స్పష్టం చేశారు. బందోబస్తు కేటాయించిన సిబ్బందికి శనివారం పోలీస్ తర్వాత మైదానంలో ఆయన ఎస్పీ జీ కృష్ణ కాంత్‌తో కలిసి బ్రీఫింగ్ నిర్వహించారు. పోలీసు సిబ్బంది మానవతాదృక్పదంతో వ్యహరించి విధులు నిర్వహించాలని సూచించారు. 1700 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మెయిన్ దర్గా, ఘాట్ ఏరియా, ట్రాఫిక్, పార్కింగ్ ఏరియాలను సెక్టార్‌లుగా విభజించి నిర్వహించాల్సిన విధులను క్షుణ్ణంగా ఎస్పీ సిబ్బందికి వివరించారు. 5 రోజులు పాటు జరిగే ఈ ఉత్సవాలలో ప్రధానమైన గంధ మహోత్సవం నాడు మరింత పటిష్టంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. దర్గా పరిసర ప్రాంతాలు, పార్కింగ్ ప్రదేశాలను 70 సీసీ కెమెరాలు, 10 డ్రోన్ కెమెరాల నిఘా నీడలో 24 గంటల పాటు కంట్రోల్ రూం పర్యవేక్షణలో ఉంటాయని తెలిపారు. సిసిఎస్ అధికారులు, సిబ్బంది ఈ ఉత్సవాలలో జరిగే దొంగతనాలు, నేరాలను అరికట్టే క్రమంలో ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గతేడాది జరిగిన సంఘటనలు తెలుసుకొని విధులు నిర్వహించాలని సూచించారు. రొట్టెల పండుగలో వాహనాల పార్కింగ్ అనేది కీలకమని, బయట నుండి వచ్చే వాహనాలకు కేటాయించిన పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే ఉంచేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. సెక్టార్ ఇంచార్జి ఆఫీసర్‌లు షిఫ్ట్‌లకు అతీతంగా సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించి విధులలో నిమగ్నం చేయాలని, అదేవిధంగా విధులు అనంతరం కూడా సెక్టార్ సిబ్బంది అందరికీ డీబ్రీఫింగ్ నిర్వహించి నిమగ్నం చేయాలని, ఎవరైనా అలసత్వం ప్రదర్శించిన, గైర్హాజరు అయినట్లయితే తప్పకుండా శాఖా పరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఇతర విభాగాలతో సమన్వయంచేసుకుంటూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్త్ విజయవంతం చేయాలని సూచించారు. మొత్తం బందోబస్త్ పోలీసు సిబ్బంది, అధికారులకు అనుకూలంగా ఉండేలా తగిన వసతితో పాటు భోజనాల ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జ అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## పెరమళ్ళపాడులో సుపరిపాలనలో తొలి అడుగు



**చేజర్ల జులై 5 ప్రభాతవార్త** చేజర్ల మండలం పెరమళ్ళపాడు గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తలపనేని జయంతుల నాయుడు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో గడపగడపకు తిరుగుతు సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ చేస్తు కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన పూర్తి చేసుకోవడంతో సంక్షేమం, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. గత వైకాపా ప్రభుత్వం అప్పుల ఓబిలోకి నెట్టిందని అన్నారు.ప్రస్తుత ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆర్థిక పరిస్థితిని చక్క బెట్టి సంక్షేమం అభివృద్ధి పై పరిగెత్తిస్తున్నారని తెలిపారు. గత ఎన్నికల మ్యానిపెస్టులో ఇచ్చిన హామీలను ఒక్కోక్కటిగా అమలు చేస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులు పోతుగుంట వెంకటేశ్వర్లు, బూతు కన్వీనర్ గోనుగుంట రాఘవులు కో కన్వీనర్ కారుమంచి అనితా, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గోన్నారు.

## ఆరోపణలు అవాస్తవం

**నెల్లూరు,జులై 5 ప్రభాతవార్త–విద్య** తమ విద్యాసంస్థలు, వాటి నిర్వహణపై ఓ పత్రికలో వచ్చిన కథనంలో వాస్తవం లేదని, ఆ కథనంలో చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఓవెల్ విద్యాసంస్థల చైర్మన్ రంగిశెట్టి వేణు శనివారం ఓప్రకటనలో తెలిపారు. తమ విద్యాసంస్థల నిర్వహణ,అందులోని వసతుల పట్ల అనేక మంది రాష్ట్ర స్థాయి అధికారులు, జిల్లాలోని విద్యాశాఖ అధికారులు కూడా తమకు ప్రశంశలు ఇచ్చిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. ఆయా పత్రికలో ప్రచురించిన కథనం పూర్తిగా అవాస్తవంఅని దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఇంటర్ బోర్డు నిబంధలన అన్నీ పాటించి గుర్తింపు పొందిన భవనా ల్లోనే తాము తరగుతు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు దీనిని గమనించాలని ఆయన కోరారు.

## జనసేన నేత కుమారుడి కిడ్నాప్



**నెల్లూరు క్రైమ్, జూలై 5, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి చెందిన జనసేన నేత శ్రీపతి రాము కుమారుడు కిడ్నాప్‌కు సంబంధించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్‌తో పాటు పలువురు జనసేననేతలు రూరల్ సీఐ గుంజి వేణుకుఫిర్యాదుచేశారు.ఈ కార్యక్రమంలో పావుజన్ని చంద్రశేఖర్ రెడ్డి, రవికుమార్, నెల్లూరు నగర, రూరల్ వివిధ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి అపూర్వ స్పందన : మంత్రి ఆనం



**ఆత్మకూరు జులై 5 ప్రభాతవార్త** ఆత్మకూరు నియోజకవర్గంలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి అయిన సందర్భంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి ఏడాది కార్యక్రమానికి ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామానారాయణరెడ్డి తెలిపారు.ఆత్మకూరు మున్సిపాల్టీ పరిధిలోని 22 వ వార్డు వీవర్స్ కాలనీలో శనివారం ఆయన ప్రతి ఇంటికి వెళ్ళి కరపత్రాలు అందిస్తు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతు ప్రతి ఇంటలోను తమ ప్రభుత్వం మొదటి ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ పథకాలను ఆకుటుంబసభ్యులు పొందిన లబ్దిని వివరిస్తు ముందుకు సాగుతు న్నామని అన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేనప్పటికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్యదక్షత, అపార అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారని ఆనం పేర్కున్నారు.ఎన్నికలలో భాగంగా ప్రజలకు ఇచ్చిన సూపర్ 6 హామిలను తమ ప్రభుత్వం చిత్త శుద్ధితో ఒక్కోక్కటిగా అమలు చేస్తు ముందుకు వెళుతుందని అన్నారు.గత ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజల ఆస్తులను ఖాజేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను అధికారంలోకి రాగానే రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించా మన్నారు.గత ముఖ్యమంత్రి పోటోను తొలగించి రాజ ముద్రతో రైతులకు పాసు పుస్తకాలను అందిస్తున్నామని అన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో 27 వేల 124 మంది విద్యార్దుల తల్లుల ఖాతాలకు 13 వేల రూపాయాలు చొప్పున మొత్తం 35 కోట్లా 26 లక్షల 12 వేల రూపాయాలను జమ చేశామన్నారు.త్వరలోనే అన్నదాత సుఖీభవ ఉచిత బస్సు ప్రయాణ హామిలను అమలు చేస్తామ న్నారు.అడబిడ్డ నిధి పథకాన్ని కూడా అమలు చేసేందుకు సిఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. పేదల సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు తమ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని మంత్రి పేర్కున్నా రు .ఈకార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి దావా పెంచలరావు, రాష్ట్ర తెలుగు మహిళా ప్రచార కార్యదర్శి పులిమి శైలజా రెడ్డి, ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మున్సిఫల్ వైస్ చైర్మన్ తుమ్మల చంద్రా రెడ్డి,స్దానిక తెలుగుదేశం నాయకులు పాల్గోన్నారు.